విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 23 ఏప్రిల్ 2024 8పేజీలు

రూ.954.67లక్షలు స్వాధీనం: కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర-తిరుపతి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆధారాలు సరిగా లేని రూ.954.67లక్షలు విలువ గల వస్తువులను ఇంతవరకు స్వాధీనం చేసుకున్నట్లు కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రూ.137.78లక్షల నగదు... రూ.116.52 విలువ చేసే ఉచితాలు... రూ.560.72 లక్షల విలువ చేసే లోహాలు... రూ.93 .75లక్షలు విలువ చేసే ఇతర వస్తువులు ఇందులో ఉన్నాయని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఇక జిల్లాలో ఇప్పటి వరకు 30,861 అనధికార రాజకీయ ప్రకటనలు తొలగించామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన 8మంది కాంట్రాక్టు ఉద్యోగులను తొలగించా మన్నారు. ఇక 11మంది శాశ్వత ఉద్యోగులపై చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. నియమావళి ఉల్లంఘించిన 28మంది వలంటీర్లను విధుల నుంచి తొలగించామన్నారు. జిల్లా కమిటీకి 38ఫిర్యాదులు రాగా...అందులో 35పరిష్కరించామన్నారు. విజిల్ యాప్ ద్వారా 702 ఫిర్యాదులు రాగా...541 ఫిర్యాదులపై చర్యలు తీసుకున్నట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎన్ జీఎస్ పీ ద్వారా 852 ఫిర్యాదులు రాగా 824ఫిర్యాదులు పరిష్కరించామన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారికి 60ఫిర్యాదులు రాగా 51 పరిష్కరించినట్లు ఆయన తెలిపారు.ఇక పత్రికల్లో 274వ్యతిరేక కథనాలు ప్రచురితం కాగా... అందులో 272పై చర్యలు తీసుకున్నట్లు ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

ఉద్యమ స్ఫూర్తి గల నేతలనే ఆదరించండి

నిజాయితీ వైపు నిలవండి - మురళిని ఎంఎల్ఏగా గెలిపించండి

రాష్టానికి ప్రత్యేక హెూదా, విభజన హామీలు అమలు పరచాలంటే- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి. సిపిఐ అభ్యర్థి మురళి విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం లక్ష్మీపురం, శ్రీనివాసపురం ,నారాయణపురం, సిద్దయ్య కాలనీ, కైకాల చెరువు ప్రాంతాలలో సిపిఐ, సిపిఎం పార్టీ కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు.

-- వార్త మెయిన్‌లో --

టెన్త్ ఫలితాల్లో జిల్లాకు ఆరవ స్థానం

- జిల్లావ్యాప్తంగా 91.28 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర- చిత్తూరు : పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఆరవ స్థానంలో నిలిచింది. గత ఏడాది రాష్ట్రస్థాయిలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో చిత్తూరు జిల్లా 17వ స్థానంలో నిలువగా, ఈ ఏడాది 91.28 శాతం ఫలితాలతో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షలకు 20939 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 19113 మంది పాస్ అయ్యారు.10793 మంది బాలురు పరీక్షలకు హాజరు కాగా అందులో 9596 మంది ఉత్తీర్ణతసాధించగా, 10146 మంది బాలికలకు కాను 9517 మంది పాసయ్యారు. జిల్లాలో 93.8 శాతం ఫలితాలతో బాలికలు సత్తా చాటారు. గత ఏడాది 69.53 శాతం ఫలితాలతో జిల్లా రాష్ట్రస్థాయిలో 17 వ స్థానంలో నిలువగా ఈఏడాది కొంతవరకు మెరుగని ఫలితాలతో ఆరో స్థానంలో నిలిచింది. జిల్లాలో ప్రథమ శ్రేణులు 15468 మంది, ద్వితీయ శ్రేణిలో2593, తృతీయ శ్రేణిలో 1057 మంది విద్యార్థులు పాసయ్యారు.

పదిలో ప్రభుత్వ బడుల జోష్...!

582 మార్కులతో మెరిసిన తిరుచానూరు విద్యార్థి వరుణ్

తిరుపతి రూరల్ మండలంలో 77 శాతం ఉత్తీర్ణత - 96 శాతం ఉత్తీర్ణతతో తుమ్మలగుంట టాప్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ బడుల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభతో రికార్డు స్థాయి మార్కులను సాధించారు. తిరుపతి రూరల్ మండలంలోని 10 ప్రభుత్వ హైస్కూల్స్ పరిధిలో మొత్తం 498 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారు.ఇందులో 9 మంది పరీక్షలకు గైర్హజరు అయ్యారు.489 మంది పరీక్షలకు హాజరయ్యారు.ఇందులో 376 మంది ఉత్తీర్ణత సాధించారు.113 మంది ఫెయిల్ అయ్యారు.మండలం మొత్తంగా 77శాతం పాస్ అయ్యారు.అమ్మవారి చెంత మార్కుల పంట....తిరుపతి రూరల్ మండలంలో తిరుచానూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు మండలంలోని టాప్ త్రీ ర్యాంకులను కైవసం చేసుకున్నారు. తిరుచా నూరు హైస్కూల్లో మొత్తం 149 మంది పరీక్షలు రాస్తే అందులో 102మంది ఉత్తీర్ణత సాధించారు. స్కూల్‌కు చెందిన ఎం.వరుణ్‌కుమార్ 582 రికార్డు స్థాయి మార్కులను సాధించాడు.మండలంలో ఇదే టాప్ మార్కులు.అదే స్కూల్‌కు చెందిన బి.రాజేష్ 578, ఎస్.పవన్ కుమార్ 575 మార్కులను సాధించి మండల స్థాయిలో రెండు,మూడు స్థానాల్లో నిలిచారు. మండల వ్యాప్తంగా 42మంది విద్యార్థులు 500కు పైగా మార్కులను సాధిం చారు. మండలంలో తుమ్మలగుంట టాప్.... తిరువతి రూరల్ మండలంలో తుమ్మల గుంట జెడ్పీ హైస్కూల్ నెంబర్ వన్ ప్లేస్‌లో నిలిచింది.స్కూల్‌లో మొత్తం 28 మంది పరీక్షలకు హాజరయ్యారు.ఇందులో 27 మంది పాస్ అయ్యారు.96 శాతం పాస్‌తో మండలంలోనే టాస్‌లో నిలి చింది.చెర్లోపల్లి 89 శాతం, దామినేడు 88శాతం, పద్మావతి పురం 84 శాతం, దుర్గసముద్రం 77 శాతం, పెరుమా ళ్లపల్లి 71 శాతం,ఎంఎం కండ్రిగ, మల్లంగుంట 70 శాతం చొప్పున,తిరుచానూరు,ఓటేరులో 68 శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే కఠినచర్యలు

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్

విశాలాంధ్ర - పుంగనూరు: నామినేషన్ ప్రక్రియలో భాగంగా పుంగనూరు నందు శాంతి భద్రతలను పరిశీ లించడానికి సోమవారం రోజున జిల్లా ఎస్పీ మణికంఠ చందుల్ విచ్చేయడం జరిగింది. ఆయన ఎన్నికల అది.కారి కార్యాలయం ఎదుట భద్రత విభాగాలను పరిశీ లించి సజావుగా నామినేషన్ ప్రక్రియ జరిగేవి ధంగా గట్టి నిఘా ఉంచాలని పోలీసులకు సూచించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమాల్లో భాగంగా ఎటువంటి అవాం ఛనీయ సంఘ టనలు జరగకుండా అన్ని రకాలుగా భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేసి అక్రమ మద్యం

2

చిత్తూరు జిల్లాలో 44 నామినేషన్‌లు దాఖలు

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : సార్వత్రిక ఎన్నికలు - 2024 కు సంబంధించి జిల్లాలో సోమవారం 44 నామినేషన్ల దాఖలు అయినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గాల వారీగా 4వ రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు. చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం.దుగ్గిరాల నాగేశ్వర రావు జాతీయ జనసేన పార్టీ ,. పి. జానకి రామరావు నేషనల్ మహా సభ పార్టీ ,ఎన్. రెడ్డెప్ప వై.యస్.ఆర్.సి. పి , ఎన్. రెడ్డెమ్మ , వై.యస్.ఆర్ సి పి చిట్టి బాబు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు నామినేషన్ దాతలు చేసినట్లు పేర్కొన్నారు. పుంగనూరు అసెంబ్లీ నియోజవర్గానికి . మురళి మోహన్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ,. చల్లా రామచంద్రా రెడ్డి తెలుగు దేశం పార్టీ , చల్లా సుప్రియ తెలుగు దేశం, చల్లా పూజా రెడ్డి తెలుగు దేశం ,షేక్ జమీర్ సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ చెందిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు వివరించారు. నగరి అసెంబ్లీ నియోజవర్గానికి. పి.డి. నారాయణ స్వామి - స్వతంత్ర్య అభ్యర్థి .గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గానికిరామరాజు అఖిల భారతీయ జనసంఘ్ ,భాస్కర్ బహుజన సమాజ్ పార్టీ ,రాము స్వతంత్ర్య అభ్యర్థి , పి. రవి కుమార్ తెలుగు దేశం పార్టీ, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గానికి. ప్రభాకర్ రెడ్డి స్వతంత్ర్య అభ్యర్థి ప్రతిమ కంచర్ల తెలుగు దేశం పార్టీ , ఎం.వి ఇందుమతి వై.యస్.ఆర్ సి పి జి. టికారాం స్వతంత్ర అభ్యర్థి. పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గానికినాగేశ్వర బి ఎస్ పి ,కట్టమంచి

2

తిరుపతి జిల్లాలో నాల్గవ రోజు 46 నామినేషన్లు

- పార్లమెంటుకు 5... అసెంబ్లీకి 41

విశాలాంధ్ర - తిరుపతి : సార్వత్రిక ఎన్నికలకు నాలుగవ రోజైన సోమవారం 46మంది నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో పార్లమెంటుకు ఐదు...అసెంబ్లీకి 41 నామినేషన్లు సమర్పించారు. పార్లమెంటకు సంబంధించి... అక్కిలిగుంట మధు (జై హిందూస్థాన్ పార్టీ), మద్దిల గురుమూర్తి (వైసీపీ) సి.నవ్య కిరణ్ (వైసీపీ), ఎం. ఉమా దేవి (జనతా కాంగ్రెస్ పార్టీ), వరప్రసాద్ రావు వెలగపల్లి (బీజేపీ) నామినేషన్లువేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలు పరిశీలిస్తే... గూడూరులో చిల్లకూరు వేమయ్య (కాంగ్రెస్), పాశి%శీ% జెశ్వంత్ కుమార్ (టీడీపీ), గోను సంధ్య రాణి (టీడీపీ), పాశి%శీ% సురేశ్ కుమార్ (టీడీపీ), పాశి%శీ% సునీల్ కుమార్ (టీడీపీ), కమతం కామాక్షి (స్వతంత్ర), దుర్గాటి పోలమ్మ (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా)... సూళ్ళూరుపేటలో కందాటి రజనీ కాంత్ (లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ), కిలివేటి సంజీవయ్య (వైసీపీ), సుభాషిణి కిలివేటి (వైసీపీ), తొప్పాని రమణయ్య (బీఎస్పీ), నిడిగుంట అరుణ (స్వతంత్ర)...వెంకటగిరిలో పంటా శ్రీనివాసులు రెడ్డి (కాంగ్రెస్),.. చంద్రగిరిలో పత్తి పుత్తూరు సుబ్రమణ్యం రెడ్డి (నబ భారత నిర్మాణ సేవా పార్టీ), కె. గణ సుధ (టీడీపీ), ఎల్. ప్రసాద్ (జాతీయ చేతి వృత్తుల ఐక్య వేదిక పార్టీ), కె.రాము (స్వతంత్ర), తురక అమరనాథ్ (జై భారత నేషనల్ పార్టీ), కె. శ్రీనివాసులు అలియాస్ కె.పి.ఎస్. వాసు (కాంగ్రెస్), కె.సాయిచంద్రిక (స్వతంత్ర), ఎం. ఉమా దేవి (జనతా కాంగ్రెస్ పార్టీ), వెంకట మని ప్రసాద్ పులివర్తి (టీడీపీ), ఎం. నీలకంఠ (జై హిందుస్థాన్ పార్టీ)...తిరుపతిలో

2

ఓటర్ అనే నేను..

విశాలాంధ్ర - తొట్టంబేడు : ఓటరు అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయతను చూపుతానని... దేశ సౌర్వాభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడటానికి ఒక ఓటరుగా నా కర్తవ్యమైన ఓటును శ్రద్ధతో, అంతఃకరణ శుద్ధితో , భయం కానీ... పక్షపాతం కానీ... రాగద్వేషాలు కానీ లేకుండా నోటుకు, మద్యానికి, కులానికి, మతానికి, సంక్షేమపథకాల ఎరకి కూడా లొంగకుండా వివేచన, విచక్షణా జ్ఞానంతో రాజ్యాంగం నాకు కల్పించిన అత్యద్భుతమైన అవకాశం అయినటువంటి ఓటు హక్కును మే 13వ తేదీ సోమవారం వినియోగించుకుంటానని... భారత రాజ్యాంగం మీద త్రికరణ శుద్ధిగా ప్రమాణం చేస్తున్నాను.

శాంతి భద్రతులకు విఘాతం కల్పిస్తే కఠినచర్యలు

(మొదటి పేజీ తరువాయి) రవాణా అరికట్టడంతో పాటు ఎప్పటికప్పుడు వాహనాలు చెకింగ్ చేయడం వలన ఒక ప్రాం తం నుండి ఇంకొక ప్రాంతానికి నగదు సరఫరా కాకుండా అడ్డుకోవచ్చు అన్నారు. రౌడీషీటర్లు గాని ఎప్పటికప్పుడు అదుపులోకి తీసుకొని బైండెవరు చేయడం జరుగుతున్నదన్నారు. ఎన్నికలు సజావుగా జరిగే విధంగా అన్ని ప్రణాళికలు రచించడం జరిగిందన్నారు మరీ ముఖ్యంగ అవాంఛనీయ సంఘటనలుకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించడం జరుగు తుందన్నారు. నిన్న ఒకరోజు మాత్రమే జిల్లాలో దాదాపు పదివేల లీటర్ల సారా ఊట ధ్వంసం చేయడం జరిగిందని అక్రమ మద్యం కూడా నాలుగు లక్షల రూపాయలు విలువ గల మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. జిల్లాలో ఉన్న ఓటర్లందరూ ఓటును ప్రశాంతంగా వినియోగించుకునే విధంగా కేంద్ర బలగాలు రాష్ట్ర బలగాలు అన్నిటిని వినియోగించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పుంగనూరు అర్బన్ సీఐ రాఘవరెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లాలో 44 నామినేషన్‌లు దాఖలు

(మొదటి పేజీ తరువాయి) విశ్వనాథ సాయి మోహన్ అఖిల భారతీయ జన సంఘ్ ,. మురళి మోహన్ తెలుగు దేశం పార్టీ ,ఎం. సునీల్ కుమార్ వై.యస్.ఆర్ సి పి, ఎం.బాబు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఆర్. రాజా స్వతంత్ర అభ్యర్థి పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎస్. అరుణ్ కుమార్ స్వతంత్ర అభ్యర్థి పవిత్ర స్వతంత్ర అభ్యర్థి . ఎన్. వెంకటే గౌడ వై.యస్.ఆర్ సి పి ,ఎన్. అమరనాథ రెడ్డి తెలుగు దేశం పార్టీ ,రేణుక రెడ్డి ఎన్ తెలుగు దేశం పార్టీ ,కే. బాషా - స్వతంత్ర అభ్యర్థి ,కుప్పం అసెంబ్లీ నియోజకవర్గానికి.ఆర్.జే. భరత్ వై.యస్.ఆర్ సి పి ,. అక్బర్ భారతీయ ప్రజాగల కళ్యాణ పక్ష , పి. రామచంద్రప్ప స్వతంత్ర అభ్యర్థి ఎ. గోవింద రాజులు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఎన్. చంద్రబాబు నాయుడు తెలుగు దేశం పార్టీ, బి. మురళీధర్ వై.యస్.ఆర్ సి పి , పార్టీ కి చెందిన అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.జిల్లా కేంద్రంలోని చిత్తూరు పార్లమెంటుతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్లో అన్ని సదుపాయాలను కల్పించారని, సంబంధిత ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

తిరుపతి జిల్లాలో నాల్గవ రోజు 46 నామినేషన్లు

(మొదటి పేజీ తరువాయి) జె.వేణుగోపాల్ రాజు (బీఎస్పీ), ఎం.నీలకంఠ (జై హిందూస్థాన్), అక్కి పల్లి ముని కృష్ణయ్య (స్వతంత్ర), నవీన్ బృంగి (స్వతంత్ర)...శ్రీకాళహస్తిలో పి.నాగరాజు నాయుడు (స్వతంత్ర), క్రుంటపాకు సురేంద్ర బాబు (బీఎస్పీ), క్రుంటపాకు మునీశ్వర్ (బీఎస్పీ), అత్తిరాల పావని (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), రోమ్మల నిరంజన్ రెడ్డి (జై భారత్ నేషనల్ పార్టీ), వి. రమేష్ (స్వతంత్ర)...సత్యవేడులో కోనేటి ఆదిమూలం (టీడీపీ), వేంపల్ల కృష్ణారావు (స్వతంత్ర), బాల గురవం బాబు (కాంగ్రెస్), సి.సుప్రియ (బీఎస్పీ) నామినేషన్లు దాఖలు చేశారు.

మండల టాపర్ యశ్వంతును సన్మానించిన హెచ్ఎం

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల టాపరుగా యశ్వంత్ ను వారి తల్లిదండ్రులను కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్షా ఫలి తాలలో యశ్వంత్ మండల టాపర్‌గా నిలిచినందుకు ఆ పాఠశాల హెచ్ఎం కోటేశ్వరరావు, ఉపాధ్యా యులు ఉమాశంకర్, మాధవరెడ్డి ఘనంగా సాలువల కప్పి సన్మానించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి విజయకుమార్ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థి యశ్వంత్ తల్లిదండ్రులు కూలి పనులు చేసుకుంటూ మండల టాపరుగా సాధించడం అభినందనీ యమని, అదేవిధంగా ఆ పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులను కూడా అభినందించారు.

అభిమానం చాటుకున్న చిన్నారులు

విశాలాంధ్ర - గంగవరం : మండలానికి చెందిన ఇద్దరు చిన్నారులు మాజీ మంత్రి అమర్నాథరెడ్డి పై తమ వెలకట్టలేని అభిమానాన్ని చాటుకున్నారు. ఆ చిన్నారుల కోరిక మేరకు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. వివరాల్లోకెళ్తే... గంగవరం మండలం మేలుమాయి పంచాయతీలోని గుండ్లపల్లి గ్రామం లో మాజీ మంత్రి అమరనాథ రెడ్డి నాలుగు నెలల క్రితం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటించారు. ఈ సందర్భంగా అదే గ్రామానికి చెందిన జయరామి రెడ్డి కుమార్తెలు గీతిక మరియు షాలినీలు తమ పొదుపు చేసి దాచుకున్న (కిడ్డి బ్యాంకు) హుండీ సొమ్మును ఆయనకు అందించి ఈ సొమ్మును నామినేషన్ కొరకు వాడుకోవాలని కోరారు. దీంతో చిన్నారులు అభిమా నంగా అందించిన ఆ హుండీని దేవాలయంలో పూజల అనంతరం పగలగొట్టి అందులోని రూ.4701 సొమ్మును నామినేషన్ దరఖాస్తు సొమ్ము కొరకు వాడుకొని ఆచిన్నారులకోరికను తీర్చారు. ఈ అంశాన్ని చూసిన పలువురు ఓ వైపు చిన్నారుల అభిమానం వెలకట్టలేనిదైతే, ఆ అంశాన్ని నాలుగు నెలల తర్వాత కూడా గుర్తుంచుకొని మాజీమంత్రి వారికోరికనుతీర్చడంగొప్పవిషయమని కొనియాడారు.

తడ మండలంలో బాలికలదే హవా

విశాలాంధ్ర - తడ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పది పరీక్షల్లో తడ మండలంలో బాలికలే హవా కనిపరిచారు తడ మండల ఫస్ట్ గా తడ బాలికల పాఠశాలలో పదవ తరగతి బాలిక బి వెంకట కీర్తి మండల స్థాయిలో 579 మార్కుల సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది మండల ద్వితీయ స్థానంలో అక్కంపేట ఏపీఎంఎస్ పాఠశాలకు చెందిన కె హరిణి 574 మార్కులు సాధించింది తృతీయ స్థానంలో తడ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ధనుశ్రీ 572 మార్కులు సాధించారు. తడ మండలంలో మొత్తం 312 మంది పరీక్షలు వ్రాయగా 221 మంది ఉత్తీర్ణత సాధించారు మండల స్థాయిలో 70%ఉత్తీర్ణతసాధించినట్లుకడ మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ రావు తెలిపారు.

24 గంటల్లో వెండి సంగతి తేల్చాలి

- బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి:శ్రీకాళహస్తీశ్వరాలయంలోని వెండిని అక్రమంగా అమ్మి సొమ్ము చేసుకున్నట్లు స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పై వస్తున్న ఆరోపణలపై విచారణ చేపట్టాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి డిమాండ్ చేశారు. 24 గంటల్లోగా వెండి సంగతి తేల్చకుంటే మెరుపు ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో వెండిని అమ్మేసి రూ.లక్షలు సొమ్ము చేసుకున్నట్లు ఆరోపణలు చేస్తోంది తాను కాదని...13 ఏళ్ల పాటు ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడుగా ఉంటున్న హేమంత్ రెడ్డి స్వయంగా బెంగళూరులోని భారతి అనే మహిళకు రూ.10 లక్షలకు విక్రయించినట్లు చెబుతున్నాడని గుర్తు చేశారు. హేమంత్ రెడ్డి చేసిన తప్పులను తెలుసుకుని... ఆ తప్పులను సరిదిద్దుకోవడంలో భాగంగా అప్రూవర్ గా మారి శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సాగించిన అవినీతి అరాచకాలను సాక్షాదారాలతో సహా బయటపెట్టి ఎస్పీకి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు చేపట్టలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే అనుచరుడు హేమంత్ రెడ్డికి బియ్యపు కుటుంబం వల్ల ప్రాణహాని ఉందని... ఆ విషయం తనకు ఫోన్లో చెప్పాడన్నారు. అతనికి ఎలాంటి హాని జరిగినా ఎమ్మెల్యేనే పూర్తి బాధ్యత వహించాలని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రూ.7 కోట్ల అవినీతి అంటూ ఆరోపణలు చేసిన ఓ వ్యక్తి... ఆ మరుసటి రోజు గుండె పోటుతో మృతి చెందాడన్నారు. తిరుమల ఆలయం బాధ్యతలు చూసే ఎమ్మెల్యే అనుచరుడు ఒకరు కూడా అనుమానస్పద రీతిలో ఉరేసుకుని మృతి చెందాడని తెలిపారు. వీరి మరణాల వెనుక కారణాలేంటో ప్రజలకు తెలియాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

అనుమానాలకు తెర

- తెదేపాలో జోష్ పెంచుతున్న టిడిపి నాయకులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం టిడిపి జాతీయ అధ్యక్షు డు నారా చంద్రబాబు నాయుడు సత్యవేడు పర్యటన అనంతరం ఆ పార్టీలో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే ఆదిమూలమే అన్ని కోణాల్లో ఆలోచించి నిర్ణయం తీసుకున్నాం రాష్ట్రంలో వచ్చేది మన ప్రభుత్వమే.. కష్టపడి ఆదిమూలమును గెలిపించండి అంటూ అధినేత చంద్రబాబు నాయుడు వెల్లడించిన విషయం తెలిసిందే.. దాంతోపాటు బీఫామ్ కూడా ఆదిమూలంకు అందించారు అభ్యర్థి మార్పు జరుగుతుందని, జరిగిన ప్రచారాలకు చంద్రబాబు నాయుడు క్లారిటీ ఇచ్చారు దాంతో అన్ని మండలాల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు ఆదిమూలంను కలిసి క్షేత్రస్థా యిలో ఎన్నికల నిర్వహణపై చేపట్టాల్సిన అంశాల గురించి చర్చించ డం జోరుగా సాగుతోంది సత్యవేడు, నారాయ ణవనం, బుచ్చినాయుడు కండ్రిగ తదితర ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు ఆది మూలంను కలిశారు.ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం నాకు అనుభవం ఉంది.పార్టీ విజయం కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరికి తప్పకుండా న్యాయం చేస్తానని సత్యవే డు టిడిపి అభ్యర్థి ఆదిమూలం వెల్లడించారు అనుమానాలు వద్దు.. నాకు తెలుసు.. ఎవరికి ఏ రకంగా గుర్తింపు ఇవ్వాలో ఆ రకంగా న్యాయం చేస్తా పంచాయతీ స్థాయిలో కూడా పార్టీలోని సీనియర్ నాయకులతో ఓ కమిటీని, అందులో క్రియాశీలక సభ్యులను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా ప్రతి పని జరిగే విధంగా చూస్తా ఇందులో అనుమానాలు వద్దు నేను మీ వాడిని మీకు నిరంతరం అందుబాటులో ఉండేవాడిని పంచాయతీ స్థాయిలో ఏ పనులు చేపట్టాలో బాగా అవగాహన ఉంది.. కలిసి పని చేద్దాం.. ఏ విషయంలోనైనా అనుమానాలు ఉంటే నేరుగా తనకు వచ్చి పార్టీలో వారు ఎవరు వచ్చి సలహాలు ఇచ్చినా స్వీకరించడం జరుగుతుందన్నారు సత్యవేడు నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగరేద్దాం.పార్లమెంటుకు వరప్రసాద్ను గెలిపించి సత్య వేడుకే మంచి పేరు తగ్గించుకునే విధంగా ముందుకెళ్తామని ఈ సందర్భంగా ఆదిమూలం నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు.

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండలంలోని నాలుగు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 350 మంది విద్యార్థులు పదవ తరగతిపరీక్షలురాయగా282 మంది(80.5శాతం) ఉత్తీర్ణత పొందినట్లు ఎంఈవో ప్రభాకరరాజు తెలిపారు. నారాయణవనం బాలికొన్నత పాఠశాలవిద్యార్థినిలుఆర్.ఎస్.కస్తూరి(590),తాఫిక(589),పాలమంగలంఉన్నతపాఠశాలవిద్యార్థికుసుమాంజలి(585) మార్కులుసాధించారు.ఎంఈఓప్రభాకర్‌రాజువిలేకరుకుఒక ప్రకటనలో తెలిపారు

చంద్రబాబు ఆదేశాలతోనే నామినేషన్ వేసా

- టిడిపి సీనియర్ నేత గ్యాస్ రవికుమార్

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : టిడిపి అధినేత చంద్రబాబు ఆదేశాలతోనే తాను గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేశానని వెదురుకుప్పం మండలం పచ్చికాపలం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత గ్యాస్ రవికుమార్ పేర్కొన్నారు. గంగాధర నెల్లూరు లో ఆయన సోమవారం విలేకరుల సమావేశం మాట్లాడుతూ రెండు రోజుల క్రితం సత్యవేడు నియోజకవర్గంలో పర్యటనకు విచ్చేసిన టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా తాను కలిసి గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ గురించి మాట్లాడితే తనను సైతం నామినేషన్ వేయమని ఆదేశించారని చెప్పారు. డాక్టర్ థామస్ ను తానేమీ వ్యతిరేకించేవాడు కాదని , అధిష్టానం ఆదేశిస్తే తాను ఆవిధంగా పాటిస్తానని వివరించారు. తన నామినేషాన్ని వాపసు తీసుకొని డాక్టర్ థామస్ గెలుపునకు పని చేయమని ఆదేశిస్తే అందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు

ఎస్ఎస్‌సి - 2024 ఫలితాలలో

భాష్యం తిరుపతి శాఖ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : ఎస్ ఎస్ సి - 2024 ఫలితాలలో భాష్యం విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారనిభాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మరియు జోనల్ ఇంచార్జ్ లక్ష్మణ్ తెలిపారు. తిరుపతి లోనిభాష్యం మెయిన్ క్యాంపస్ లో ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ భాష్యం విద్యార్థులు జి.దీపికశ్రీ 597, జి.ప్రేమ్ కుమార్ 593, కె.అబ్బుల్ ఫైజాన్ 593, వై.హరజీత్ రెడ్డి 592,యల్.వేదిక కృష్ణ 590, యస్.తనీష్ 590 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలిపారు.590 పైగా మార్కులను 6 మంది, 550 ఆ పైగా 53 మంది, 500 ఆ పైగా 114 మంది విద్యార్థులుసాధించారన్నారు. పరీక్షలు వ్రాసిన ప్రతి ఇద్దరిలో ఒకరు 500కు పైగా మార్కులు మరియు మాథ్స్ లో ప్రతిఇద్దరిలో బకరు 90కు పైగా మార్కులు సాధించారని తెలిపారు. ఇంతటి ఘన విజయానికి తోడ్పడిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు భాష్యం రామకృష్ణ అభినందనలు తెలిపారు.

అట్టహాసంగా పాశిం సునీల్ కుమార్ నామినేషన్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులో ఎన్డీయే బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ సోమవారం నాడు నామినేషన్ దాఖలు ప్రక్రియ అట్టహాసంగా సాగింది. తొలుత గూడూరు విఘ్నేశ్వరపురం లోని వినాయకుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ నుండి భారీ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో సుమారు పదివేల మంది టీడీపీ నాయకులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు. ర్యాలీ, రోడ్ షో దూడల కాలువ సంగం థియేటర్, హాస్పిటల్ రోడ్డు, టవర్ క్లాక్ సెంటర్ మీదుగా ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుంది. ర్యాలీలో తెలుగు తమ్ముళ్లు, జనసైనికులు, బీజేపీ నాయ కులు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున హాజరయ్యారు. పాశిం సునీల్ కుమార్ ప్రచార రథంపై నుంచి ప్రజలకు అభివాదం చేసుకుంటు, ఆప్యాయంగా అందరిని పలకరించుకుంటు ముందుకు సాగారు. ర్యాలీలో ఆయన వెంట ప్రచారరథంపై తెలుగుదేశం గూడూరు నియోజకవర్గ ఎన్నిక ఇంచార్జ్ కరిముల్లా, గంగాప్రసాద్, నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి, కనుమూరి హరి చంద్రా రెడ్డి, శీలం కిరణ్ కుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో చేరుకొన్న రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరును నెల్లూరు జిల్లాలో కలుపుతామన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను పరిషరిస్తామన్నారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తామన్నారు. ఫ్లై ఓవర్ బ్రిడ్జి పూర్తి చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే, అభివృద్ధి సంక్షేమం రెండు సమన్వయంగా ప్రజలకు అందించాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు తో మద్దతు తెలపాలని ఆయన కోరారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోడీ కలయికతో ఆంధ్రప్రదేశ్ లో ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ ఐదు మండలాల తెలుగుదేశం మ, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు, పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

టిడిపి ప్రచారంలో మునికుమార్ పాల్గొన్నాడనడం అవాస్తవం

- ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎపిఎస్‌పిడిసిఎల్ ఉద్యోగి ఎం.మునికు మార్ తెలుగుదేశం పార్టీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని వచ్చిన వార్త అవాస్త మని తెలుగుదేశం-జనసేన-బిజేపి ఉమ్మడి ఎమ్మె ల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొజ్జలు వెంకట సుధీర్ రెడ్డి అను నేను శ్రీకాళహస్తి శాసనసభ నియోజకవర్గ అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీ తరపున పోటీ చేయుచున్నానని చెప్పారు. శ్రీకాళహస్తి శాసన సభ్యుడిగా గెలవడం కొరకు నియోజక వర్గములోని ప్రతి ఓటరును కలుస్తూ వారిఊ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించ వలసినదిగా కోరుతున్నానని, తన ప్రచారంలో భాగంగా ఈ నెల 13న పానగల్ ప్రాంతం 29, 30వ వార్డు లలో ప్రచారం నిర్వహిస్తూ ప్రతి ఓటరుతో కలిసి ఓటును అభ్యర్థిస్తూ ఓటరుతో పోటోలు దిగడం జరిగిందన్నారు. అదే రోజు ఉదయం సుమారు 11.30 గంటల సమయంలో ఎం.మునికుమార్ ఇంటికి వెళ్ళి నాకు ఓటు వేయవ లసినదిగా వారి కుటుంబసభ్యులందరిని అభ్యర్థిస్తూ ఫోటో దిగడం జరిగిందని, ఈ దృశ్యాన్ని ఆసరాగా తీసుకొని సదరు ఎం. మునికుమార్ ఎపిఎస్‌పిడిసిఎల్ ఉద్యోగి అని తెలిసికొని వై.సి.పి. అనుకూల దినపత్రిక రేణిగుంట 'సాక్షి' విలేఖరి ప్రభుత్వ ఉద్యోగి అయిన ఎం.మునికుమార్ యిబ్బంది పెట్టే ఉద్దేశ్యంలో ఈ నెల 14వ తేదిన సాక్షి దిన పత్రిక'లో టిడిపి ప్రచారంలో ప్రభుత్వ ఉద్యోగులు' అనే శీర్షిక పెట్టి అబద్ధపు వార్తను ప్రచురించడం జరిగిందన్నారు. ఇది పూర్తిగా అబద్ధము, అవాస్తవము అని ఖండించారు. సదరు ఎం. ముని కుమార్ మా వెంట వచ్చి ఎలాంటి ప్రచారంలో పాల్గొన లేదని, ఈ వార్తను పంపిన సదరు రేణి గుంట సాక్షి విలేఖరి పై క్రిమినల్ చర్యలు తీసుకొనుటకు నిర్ణయించామని చెప్పారు. ఈఅబద్ధపు వార్తను పూర్తిగా ఖండించుచున్నామని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఒక ప్రకటనలోతెలిపారు.

ఖబర్దార్ మేము బ్లాక్ బుక్కులో రాసుకుంటాం

- వైసిపి యువనేతలు

విశాలాంధ్ర- తిరుపతి : టిడిపి , జనసేన నేతలు సభల్లో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం.. దీని కారణంగా ఎంతోమంది పై రాళ్ళ దాడులు జరిగేలా వ్యవహరించారని...ఈ సంఘ విద్రోహ శక్తులను తయారు చేసే ఈ ఉమ్మడి పార్టీల నేతల పేర్లను తాము కూడా బ్లాక్ బుక్కులో రాసుకుంటామని.. వైసీపీ యువనేతలు అజయ్ కుమార్ , పసుపు లేటి సురేష్‌లు ఆగ్రహం చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో సోమవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ టిడిపి వారు రెడ్ బుక్కు పెట్టారని గుర్తుచేశారు.ఈ బుక్ బెదిరింపులకు తాము బెద రమ న్నారు. ఈమధ్య కాలంలో ఓ రక్షక భటుడి కన్ను పోవడానికి ఈ రెచ్చగొట్టే మాటలే కారణం అయిందన్నారు. కానిస్టేబుల్ ను కనీసం పరామర్శించే దిక్కు కూడా ఉమ్మడి పార్టీల నేతలకు లేదా అని ప్రశ్నిం చారు. ఇకపై రెచ్చగొట్టే మాటలు మానుకోవాలని హెచ్చరించారు.

'పది'లో 92.81శాతం ఉత్తీర్ణత

- టాపర్లుగా లక్ష్మీప్రియ, నేహ సాయిజాదవ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల్లో శ్రీకాళహస్తి విద్యార్థులు 92.81శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ పరీక్షల్లో 600కు 596 మార్కులు సాధించి కె.లక్ష్మీప్రియ (ఎస్‌ఎస్ బీ మున్సిపల్ హైస్కూల్), నేహ సాయి జాదవ్ (రత్నం హైస్కూల్) మొదటి స్థానంలో నిలిచారు. శ్రీకాళహస్తి పట్టణం, గ్రామీణంలో 44 ఉన్నత పాఠశాలల నుంచి 2,059మంది విద్యా ర్థులు పరీక్షలుగా రాయగా... అందులో 1,911మంది ఉత్తీర్ణత సాధిం చారు. శ్రీకాళహస్తి గ్రామీణంలో 11ఉన్నత పాఠశాలల నుంచి 310 మంది పరీక్షలు రాయగా... అందులో 270మంది (87.09శాతం) ఉత్తీర్ణత సాధించారు. శ్రీకాళహస్తి పట్టణ పరిధిలో 11 ప్రభుత్వ పాఠశాలల నుంచి 902మంది పరీక్షలు రాయగా... అందులో 802మంది (88.91శాతం) ఉత్తీర్ణత సాధించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని 22 ప్రైవేటు పాఠశాలల నుంచి 847మంది పరీక్షలు రాయగా...అందులో 839మంది (99.05శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కాగా ఈ పరీక్షల్లో 595 మార్కులలో ఆర్.లక్ష్మీమానస (శ్రీచైతన్య), ఎ:జ్యోష్ణి (శ్రీచైతన్య) ద్వితీయ స్థానం... 593మార్కులతో మనస్విని (భాష్యం) తృతీయ స్థానంలో నిలిచారు.

తెలుగుదేశం కూటమి ప్రభుత్వంతోనే

గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం: బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : తెలుగుదేశం కూటమి అధికారంలోకి వస్తేనే గ్రామాల అభివృద్ధి ప్రజలకు సంక్షేమం అందుతుందని మాజీ మంత్రి వర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ అన్నారు. శ్రీకాళహస్తి మండలంలోని వివిధ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి జనసేన బిజెపి కూటమి శ్రీకాళహస్తి నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వ హించారు. ప్రచారంలో భాగంగా గోపాలకృష్ణ పురం గ్రామ ప్రజలను ఉద్దేశించి బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ.తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వస్తానే సూపర్ సిక్స్ అనే పథకాలతో పాటు బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకా లను అమలు చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో మౌలిక వసతులు పూర్తిగా దెబ్బతిన్నాయని గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి ఏపీలో కూటమి ప్రభుత్వం అధికా రంలోకి రావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపో యాయని వాపోయారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హాయంలో గ్రామాల్లో జరిగిన అభివృద్ధి తప్ప ఈ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అన్నది కనిపించడం లేదని కనీసం వీధిలైట్లు త్రాగునీరు కూడా లేని పరిస్థితి నెలకొందని గ్రామాల్లోని చదువుకున్న యువత నిరుద్యోగులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కోసం పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని అవేదన వ్యక్తంచేశారు. తన కుమారుడు తండ్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి బాటలో పయనిస్తారని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి మళ్లీ గోపాలన్న పాలన తీసుకొస్తారని మే 13 న జరగను న్న ఎన్నికల్లో తన తన యుడు ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఆదరించి సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంబాబు నాయుడు , బలరామయ్య, రమేష్ నాయుడు, శివప్రసాద్, సతీష్, ముని రామయ్య, వెంకట ముని, సుమన్, మణి, సురేష్, వీరాస్వామి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

విజేత విద్యార్థుల విజయ దుందుభిక

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పదవ తరగతి 2024 సంవత్సర ఫలితాలలో విజేత పాఠశాల విద్యార్థులు విజయ దుందుభి మోగ్రించారు. కాళహస్తి పట్టణంలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి విజేత పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపజేశారు. విజేత పాఠశాల విద్యార్థులైన టి.చిన్మయి జ్యోతి 585/600, పి మౌనిక 585/600 మార్కులతో సత్తా చాటడంతోపాటు ఉత్తీర్ణతా శాతం 100కి 500 పైగా మార్కు లు సాధించిన విద్యార్థులు 60 శాతంగా నమోదైనట్లు పాఠశాల డైరెక్టర్ తెలియ జేశారు. విజేత పాఠశాల ప్రారంభించిన ఏడు సంవత్సరాల లోనే రాష్ట్ర స్థాయి మా ర్కులు సాధించిన మా విద్యా కుసుమాలకు విజేత స్కూల్ యాజమా న్యం తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఫలితాలను సాధించడంలో అహర్ని శలు శ్రమిం చిన మా ఉపాధ్యాయ బృందానికి స్కూల్ యాజమాన్యం తరపున డైరె క్టర్ కాయం సుబ్బరామిరెడ్డి,ప్రిన్సిపల్ రామ్ ఉమా సింగ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

నేడు పోతుగుంట రాజేష్ నాయుడు నామినేషన్

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: 'ఇండియా' కూటమి శ్రీకాళహస్తి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ పోతుగుంట రాజేష్‌నాయుడు మంగళవారం తన నామినేషన్ దాఖలు చేయను న్నారు. ఇందులో భాగంగా ఉదయం 9గంటలకు శ్రీకాళహస్తి పట్టణం గోపాల వనంలో గల రాజేష్ నాయుడు స్వగృహం నుంచి ప్రదర్శన బయలుదేంనుంది. ఈ ప్రదర్శన ముత్యాలమ్మగుడివీధి, నగరివీధి, బజారువీధి, సన్నిధివీధి, పొన్నాల మ్మగుడి మీదుగా ఆర్డీవో కార్యాలయం చేరనుంది. అక్కడ రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డికి పోతుగుంట రాజేష్ నాయుడు తన నామినేషన్ అందజేయ నున్నారు. ఈ నామినేషన్ కార్యక్ర మంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఆమ్‌ఆద్మీ పార్టీ శ్రేణులు పాల్గొననున్నాయి. తన నామినేషన్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని రాజేష్ నాయుడు విజ్ఞప్తి చేశారు.

తిరుపతిలో బిజెపి భారీ ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డాక్టర్ వరప్ర సాద్ నామినేషన్ సందర్భంగా తిరుపతిలోని బాలాజీ కాలనీ సెంటర్ వద్ద డాక్టర్ పూలే విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీ ప్రారంభమై ప్రకాశం రోడ్డు ,టౌన్ క్లబ్ ,గాంధీ రోడ్డు ,మీదగా బండ్ల వీధి, పెద్దకాపు వీధి, గ్రూప్ థియే టర్స్, మీదగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్దకు ర్యాలీ ముగిసినది తనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా పూలమా లవేసి నివా ళులర్పించిన బిజెపి నాయకులు కార్యకర్తలు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు మురుగన్ విచ్చేశారు.ఈ భారీ ర్యాలీలో బిజెపి తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ వరప్రసాద్ తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కేంద్ర మంత్రివర్యులు మురుగన్,బిజెపి తెలుగుదే శం, జనసేన పార్టీ, రాష్ట్ర మరియు జిల్లా నగర నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా మహిళలు యువత వ్యాపారస్తులు పారిశ్రామికవేత్తలు మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగిందన్నారు.

పదవ తరగతిలో ది స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పదవ తరగతి పరీక్షల్లో ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచినట్లు పాఠశాల కరస్పాండెంటు జనార్ధన రావు పవార్ సోమవారం తెలిపారు. ది స్కూల్ కు చెందిన ఎస్.సానియా 590, పి.మదీనా తబ్బుసమ్ 584, ఎం.గ్రీష్మ 582, కె.జేశ్వత 581తో పాటుగా 37 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని ఆయన తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆయన అభినం దించారు. ఈ కార్యక్ర మంలో ప్రధానోపాధ్యాయురాలు విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బియ్యపు మధు నుంచి రక్షించండి

- వైసీపీ నేత హేమచంద్రారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి నుంచి తనను రక్షించాలని ఆయన అనుచరుడు, వైసీపీ నేత హేమ చంద్రా రెడ్డి వేడుకున్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయ సమీపంలోని బిక్షాల గాలిగోపురం వద్ద రోడ్డుపై నిలబడి సోమవారం ఆయన 'ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యుల నుంచి ప్రాణ హాని ఉంది.'... 'దేవస్థానంలో వెండిపై సమగ్ర విచారణ జరపాలి' అని ప్లకార్డులు చేతబట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా హేమచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులతో కలసి ముక్కంటి ఆలయంలోని వెండిని తన చేతుల్తో తీసుకెళ్లి బెంగళూ రులో వారు అప్పగించమని చెప్పిన చోట అప్పగించి తప్పు చేశానన్నారు. అందుకే శివుని ముందు తప్పు ఒప్పుకోవడానికి ఆలయం వద్దకు వచ్చానన్నారు. ఈ వెండి బాగోతం గురించి, తనకు ప్రాణహాని ఉందని ఈ నెల 13వ తేదీ తిరుపతి ఎస్పీ కార్యాలయంలో తాను ఫిర్యాదు చేసినా... ఇంతవరకు ఏ అధికారి చర్యలు తీసుకోక పోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చేసిన వెండి విక్రయం, లిక్కర్ కుంభకోణంపై విచారణ చేయాలని హేమచంద్రారెడ్డి డిమాండు చేశారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి నుంచి తనకు ప్రాణహాని ఉందన్నారు. గతంతో తన మిత్రుడు కూడా ఒకరు ఎమ్మెల్యే కారణంగా ప్రాణాలు కోల్పోయాడని ఆయన ఆరోపించాడు. బియ్యపు మధు చేసిన డీకేటీ భూముల కుంభకోణం కూడా వారం, పదిరోజుల్లో తగిన సాక్ష్యాధారాలతో బయట పెట్టడా నికి తాను సిద్ధంగా ఉన్నానని హేమచంద్రారెడ్డి ప్రకటించారు. ఈ కారణంగా తన ప్రాణాలకు ముప్పు జరిగితే ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యు లే కారణం అవుతారన్నారు. తనకు ఎలాంటి సమస్యలు లేవని... ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం తనకు లేద న్నారు. ఆరోగ్యపరంగా కూడా తాను బాగున్నానని హేమ చంద్రారెడ్డి చెప్పారు. తాను గతంలో ఎమ్మె ల్యేతో చాలా సన్నిహితంగా ఉండేవాడనని... ఆయ న తీరు కారణంగానే తాను దూరం కావాల్సి వచ్చిందన్నారు. శివయ్య గుడిలో ఆయన చేసిన అక్రమాలతో పాపం పండుతుం దన్నారు. ముక్కంటి ఆల యంలో పూజలు చేసే వెండి సామాగ్రి తన ద్వారా ఎమ్మెల్యే బియ్యపు మధుసూ దనరెడ్డి బెంగళూరుకు పంపారన్నారు. అందుకు గాను బెంగళూరుకు చెందిన భారతి అనే మహిళ తన ఖాతాకు రూ.10లక్షలు జమ చేసిందని హేమచంద్రారెడ్డి తెలి పారు. ఆమె ఎవరో కూడా తనకు తెలియదని... ఎమ్మెల్యే బియ్యపు మధు సూచనల మేరకే భారతి తన ఖాతాకు డబ్బు పంపిందన్నారు. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని హేమచంద్రారెడ్డి డిమాండు చేశారు. తన వద్ద పూర్తి ఆదారాలు ఉన్నాయన్నారు. వెండి అక్రమ విక్రయంపై సాక్ష్యాలు చూపడానికి తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ ఎన్నికల్లో మళ్లీ బియ్యపు మధును గెలిపిస్తే... శ్రీకాళహస్తి ప్రజలు తమ సొంత ఇళ్లలో కూడా ఉండలేరన్నారు. అందుకే ఆయనకు ఓటు వేయొద్దని హేమచంద్రారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బీసీ వసతి గృహాల్లో 96శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి డివిజను పరిధిలోని వెనుకబడిన తరగతుల వసతి గృహాల్లో 10వ తరగతి విద్యార్థులు 96శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ శాఖ సహాయ సంక్షేమ అధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. శ్రీకాళహస్తి డివిజను పరిధిలోని తొమ్మిది వసతి గృహాల నుంచి 139మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా.. .అందులో 133మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఇందులో 117 మంది ప్రథమ శ్రేణి, 13 మంది ద్వితీయ శ్రేణి, ముగ్గురు తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనట్లు చంద్రశేఖర్ తెలిపారు. ఐదు వసతి గృహల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 24మంది వసతి గృహ విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించారని చంద్రశేఖర్ తెలిపారు. తొట్టంబేడు బీసీ బాలికల వసతి గృహానికి చెందిన నవ్య 574 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిందన్నారు. బుచ్చినాయుడుకండ్రిగ, సత్యవేడు (బాలురు), సత్యవేడు (బాలికలు), నాగలాపురం (బాలికలు), వెంకటగిరి (బాలికలు) వసతి గృహాల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. ఉత్తమ ఉత్తీర్ణతకు సహకరించిన వార్డెన్లు, బోధన సిబ్బందిని చంద్రశేఖర్ అభినందించారు.

15మంది వలంటీర్లు రాజీనామా

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామ సచివాలయం పరిధిలో గల 14 మంది వలంటీర్లు, కాసరం గ్రామ సచివాలయం పరిధిలో ఒక వలంటీరు సోమవారం తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. వీరు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్ కు అందజేశారు. ఈ రాజీనామాలను ఎంపీడీవో ఆమోదించారు. కుటుంబ ఆర్థిక సమస్యలు, వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు వలంటీర్లు చెప్పినట్లు ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. కాగా తొట్టంబేడు మండలంలో ఇప్పటి వరకు 46 మంది వలంటీర్లు ఉద్యోగానికి రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు.

ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

- ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బాబు

విశాలాంధ్ర - కార్వేటినగరం : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని జీడి నెల్లూరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డి రమేష్ బాబు అన్నారు. సోమవారం మండల పరిధిలోని కలికిరిండ్లు, ఆర్ కే వి బి పేట గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న మామిడి తోట వద్ద కలిసి గిట్టుబాటు ధర ఎంత వస్తుందని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధి కూలీలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కూలీ రావడం జరుగుతుందన్నారు. అనంతరం చెయ్యి గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఉపాధి కూలీలతో మాట్లాడారు. కూలీలంతా చెయ్యి గుర్తుకే ఓటు వేస్తామని రమేష్ బాబుకు హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. వర్ధిల్లాలంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నాయకులు శివారెడ్డి, ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు, దినకర్, తులసీమని, పుష్ప రాజ్, కన్నన్, బండ్ల సుబ్బరాజు, మోహన్, యుగంధర్ నాయుడు, వెంకటేష్, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసి గురుకుల విద్యార్థి స్టేట్ సెకండ్ - తిరుపతి జిల్లా ఫస్ట్

విశాలాంధ్ర - దొరవారిసత్రం: సోమవారం విడుదలైన10వ తరగతి పరీక్ష ఫలితాల్లో దొరవారి సత్రం మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు100% శాతం ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు.77 మందికి గాను 77 ఉత్తీర్ణులై ఉత్తమ ఫలితాలు సాధించారు. రాష్ట్రస్థాయిలో చూస్తే గురుకుల పాఠశాల విద్యార్థి కుర్ర. పంచ జన్య 595/600 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాదించాడు. తిరుపతి జిల్లా స్థాయిలో, మండల స్థాయిలోను ప్రథమ స్థానంలోపంచ జన్య కు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు . కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ తిరుపతయ్య అభినందిస్తూ ఆనందానికి చిహ్నంగా టపాకాయలు కాల్చి సంతోషాన్ని పంచుకున్నారు.

అట్టహాసంగా టిడిపి అభ్యర్థి చల్లాబాబు నామినేషన్

- నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి తరలివచ్చిన వేలాది మంది

- ఫుల్ జోష్ లో కూటమి నాయకులు

- ప్రశాంతంగా సాగిన నామినేషన్ ర్యాలీ

విశాలాంధ్ర - పుంగనూరు: ఎన్డీఏ కూటమి పుంగనూరు అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సోమవారం రోజున ఎన్డీఏ కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి ఆరో కార్యాలయానికి నామినేషన్ వేయడానికి పట్టణంలోని బాలాజీ థియేటర్ నుండి ర్యాలీగా రావడం జరిగింది ఈ ర్యాలీకి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి కూటమి నాయకులు కార్యకర్తలు దాదాపు 15వేల పైచిలుకు రావడం జరిగింది దీనితో అడుగడుగునా నాయకులు కార్యకర్తలు బ్రహ్మరథం పడుతూ బళ్లారి డ్రమ్స్ నడుమ పార్టీ నాయకులు కార్యకర్తలు యువత ముత్యాలు చేసుకుంటూ ఫుల్ జోష్ గా ర్యాలీ గోకుల్ సర్కిల్ చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ నియోజక వర్గంలో అధికార పార్టీ నేతలు ఎక్కడ చూసినా భూ కబ్జాలు ఇసుక మైనింగ్ దోపిడీ దౌర్జన్యాలు దుర్మార్గాలు అక్రమ కేసులు తో పాలన చేపట్టడం జరుగుతున్నది అన్నారు నియోజకవర్గ పరిధిలో ఎటువంటి అభివృద్ధి చేయకుండా మరలా నాకు ఓటేయాలని అధికార పార్టీ నేత ఓట్లు అడగడం చాలా సిగ్గుచేటు అన్నారు ఎక్కడ చూసినా అవినీతి పొంగిపొర్లుతున్న దన్నారు దోపిడీదారులు మరలా ఓట్లు కావాలని మీ దగ్గరకు రావడం జరుగుతున్నది అన్నారు అలాంటి నాయకులను ఈ ఎన్నికల్లో తరిమి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా మంత్రిగాఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టాడు తప్ప ఏ ఒక్క ప్రజానీకానికి సహాయం చేసిన సందర్భం లేదన్నారు అభివృద్ధి చేయకుండా రాష్ట్ర ప్రజల వనరులను దోచుకోవడం జరిగిందన్నారు రాష్ట్ర ప్రజలకు నకిలీ మద్యం తాపీ కోట్లాది రూపాయలు కొల్లగొట్టింది పెద్దిరెడ్డి కుటుంబమని వారు పేర్కొన్నారు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి ని ఉద్దేశించి సెటైర్లు వేయడం జరిగింది అందులో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోమాలో ఉన్నాడేమో 12 ఏళ్ల తర్వాత చెబుతాడు జగన్మోహన్ రెడ్డిని నేను అరెస్టు చేశానని జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కు నాకు సంబంధం ఉందా? సిబిఐ కోర్టు జగన్మోహన్ రెడ్డిని అరెస్టు చేస్తే ఎక్కడ గాని జగన్ మోహన్ రెడ్డి కూడా కిరణ్ కుమార్ రెడ్డి నన్ను అరెస్ట్ చేశారని 12 ఏళ్ల కాలంలో తెలపలేదన్నారు విభజనకు నేను కారణము అంటున్నాడు నేను ముఖ్య మంత్రి పదవే వదిలేశానన్నారు భగవాన్ సాయిబాబా ట్రస్ట్ నుంచి నేను టన్నుల బంగారం ఎత్తుకునిపో యానని పెద్ది రెడ్డి మతిస్థితం లేకుండా మాట్లాడుతున్నారన్నారు కాణిపాకం లోనైనా తరిగొండలోనైనా నువ్వు నిర్మించిన అయ్యప్ప స్వామి ఆలయంలో నైనా నువ్వు ఆరోపించిన వాటికి ప్రమాణం చేయడానికి నేను సిద్ధం నువ్వు సిద్ధమానంటూ సవాలు విసిరారు ఒక ఋషి ఒక వ్యక్తికి శాపం పెట్టాడంట నువ్వు జీవితంలో నిజం మాట్లాడితే నీ తల వెయ్యి ముక్కలవుతుందని ఈ పెద్దిరెడ్డికి అటువంటి షాపు ఉన్నట్టుంది జీవితంలో ఎప్పుడు నిజం మాట్లాడడు వయసు పెద్దదైతే సరిపోదు మాట్లాడే భాష సంస్కారం తో మాట్లాడాలని హితవు పలికారు ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు వెంకటరమణ రాజు మాధవరెడ్డి సయ్యద్ సుహేల్ భాష శ్రీకాంత్ జనసేన నాయకులు విరుపాక్షి హరి నాయక్ బాలాజీ నాయక్ బొడ్డు శ్రీనివాసులు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

తొట్టంబేడులో 86.64శాతం ఉత్తీర్ణత

నాలుగు పాఠశాలల్లో వందశాతం - మండల టాపర్‌గా అనిత

విశాలాంధ్ర-తొట్టంబేడు: రాష్ట్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తొట్టంబేడు మండల విద్యార్థులు 86.64 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 277మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 240మంది ఉత్తీర్ణత సాధించారు. తొట్టంబేడు మండలంలోని చియ్యవరం, బోనుపల్లె, కాసరం, లింగమనాయుడుపల్లె ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. బోనుపల్లె విద్యార్థిని కె.అనిత 565మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. వై.దయన (పెద్దకన్నలి) 560, చంద్రిక (బోనుపల్లె) 557మార్కులతో వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. పాఠశాల వారీగా పరిశీలిస్తే... పెద్దకన్నలి 85శాతం, పూడి 92.1, ఎగువ సాంబయ్యపాళెం 86, గుండేలిగుంట 81.8, తొట్టంబేడు 63, చిట్టత్తూరు 90, పెద్దకనపర్తి 96, పిల్లమేడు 91.6శాతం ఫలితాలు సాధించారు. పదవ తరగతి పరీక్షల్లో తొట్టంబేడు ఉన్నత పాఠశాల చివరి స్థానంలో నిలిచింది.

శ్రీకాళహస్తిలో ఆరు నామినేషన్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో సోమవారం ఆరు మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. పేరం నాగరాజునాయుడు (స్వతంత్ర), కుంట్రపాకు సురేంద్రబాబు (బీఎస్పీ), కుంట్రపాకు మునీశ్వర్ (బీఎస్పీ), అత్తిరాల పావని (పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా), రొమ్మాల నిరంజన్ రెడ్డి (జై భారత్ పార్టీ), వి.రమేష్ (స్వతంత్ర) అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని రవిశంకర్ రెడ్డి తెలిపారు.

కేఎం పురంలో ఇంటింటా ప్రచారంలో వైసిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కలతూరు కృపా లక్ష్మి గెలుపు కోసం డిప్యూటీ సీఎం నారాయణస్వామి కుమార్తెలు ప్రతిభా గాంధీ, డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని ప్రచారంలో భాగంగా సోమవారం కేఎం పురం, కేఎం పురం దళితివాడ, గొల్ల ఇంళ్లు, దళిత వాడ ప్రచారం నిర్వహించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ లతా బాలాజీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి 2 లక్షలకు పైగా లబ్ధి చేకూర్చడం జరిగిందని పేర్కొన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదవారి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని వివరించారు. ప్రచారంలో భాగంగా గొల్ల కండిగ దళిత వాడలో పూల వర్షం కురిపించారు. ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శేఖర్ రాజు, జిల్లా వైసీపీ కోశాధికారి ధనుంజయ రెడ్డి, మాజీ కన్వీనర్ ధనంజయ వర్మ, వైస్ ఎంపీపీ కార్తీక్ రెడ్డి, సర్పంచులు గుణవతి లోకనాథ నాయుడు, ధన శేఖర్ వర్మ, శేఖర్ రెడ్డి, మండల జెసిఎస్ చైర్మన్ పురంధర్, నాయకులు ఇవి చందు, ఉప్పరపల్లి శేఖర్, విజిల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కందయ్య, మురళీకృష్ణ రెడ్డి, రవి రెడ్డి, మురళి, సతీష్, జేమ్స్, తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరులో ఐదు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ఎన్నికల అధికారి నామినేషన్ల ప్రక్రియకు నోటిఫికేషన్ జారీ చేయడంతో ఫోను నియోజ వర్గంలో పోటీ చేస్తున్న అభ్యర్థులు సోమవారం రోజున నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది అందులో పుంగనూరు ఎన్డిఏకూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుండి చల్లా రామచంద్రారెడ్డి చల్లా సుప్రియ రెడ్డి చల్ల పూజారెడ్డి ముగ్గురు నామినేషన్లు వేయడంజరిగింది.అదేవిధంగా ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీ నుండి మురళీ మోహన్ యాదవ్ నామినేషన్ వేయడం జరిగింది అలాగే సోషియల్ డెమోక్రటిక్ ఇండియా పార్టీ అభ్యర్థిగా ఎస్ జమీర్ నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. మీరు నామినేషన్ పత్రాలను ఆరో మధుసూదన్ రెడ్డి స్వీకరించడం జరిగింది.

పేటలో ఐదు నామినేషన్ దాఖలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: 121-సూళ్లూరుపేట (ఎస్సీ) అసెంబ్లీ నియోజకవర్గం 1.లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ కందాటి రజినీకాంత్ 2. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య 3.యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీమతి కిలివేటి సుభాషిణి 4.బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీ తొప్పాని రమణయ్య 5. ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా శ్రీమతి నిడిగుంట అరుణ నామినేషన్ పత్రాలు సూళ్లూరుపేట రిటర్నింగ్ అధికారి చంద్రమునికి అందజేసినారు.

పది పరీక్షా ఫలితాల్లో...
సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సోమవారం విడుదలైన పదోతరగతి పరీక్షా ఫలితాల్లో సిద్ధార్థ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు అత్యధిక శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను డి.విష్ణువర్ధన్ రెడ్డి-573 (మొదటి స్థానాన్ని) షేక్ మొహమ్మద్ జావీద్-543 (ద్వితీయ స్థానాన్ని), బి.పార్థ (శ్రావణి-512(తృతీయ స్థానాన్ని), షేక్ హమీద్ బాషా-477, పి. లోకేష్-413, జి.హర్షవర్ధన్-358, టి. రోషిక్-335, సిహెచ్.కార్తీక్ రెడ్డి-313,యం. పూర్ణచంద్ర-286 మార్కులను సాధించినట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సిద్ధార్థ స్కూల్ యాజమాన్యం వి.ఆర్.సరిత, పి.అరుణ అభినందించారు.

నారాయణ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు

విశాలాంధ్ర - వి.కోట: మండలంలోని నారాయణ కార్పొరేట్ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక ఉత్తీర్ణత సాధించారు. జవుని పల్లికి చెందిన విద్యార్థులు వై వైభవ్,.పి రచన లు సోమవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ గీత తెలిపారు.. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన విజయం విద్యార్థులు

విశాలాంధ్ర - చిత్తూరు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో చిత్తూరు నగరంలోని విజయం పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శైలజ మూర్తి తెలిపారు. పాఠశాలలో వంద శాతం మంది విద్యార్థులు పాస్ అయ్యాయని అందులో శృతి అనే విద్యార్థి 591 మార్కులు పూజిత,లోకేష్584, మో షికా 579, సూచిక రెడ్డి 578 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 540 మార్కులకు పైగా 28 విద్యార్థులు, 500 మార్కులు పైగా44 విద్యార్థులు ఉన్నట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాలఅధినేత ఉపాధ్యాయులు అభినందించారు.

10 వ తరగతి ఫలితాలలో
బి.వి.కె. విద్యాసంస్థలు రాష్ట్రస్థాయి ర్యాంకులు

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్ హథీరాంజీ కాలనీలో వున్న బి.వి.కె గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ విద్యార్థులు 2024 10 వ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి విజయ దుంధుభి మోగించారు.వరుసగా ఎమ్. యశస్విని (595 మార్కులు), ఎమ్. జాహ్నిత (593 మార్కులు), జ్ఞానసాయి హాసిని (593 మార్కులు), రామ్కుమార్ రెడ్డి (593 మార్కులు), ఎమ్. ధనుష్ (593 మార్కులు), టి. భాసితా యాదవ్ (592 మార్కులు), బి. హరిప్రియ (591 మార్కులు), సి. యశశ్వి (591 మార్కులు), ఎన్. కుషిసాయి సత్య (591 మార్కులు), ఎమ్. అఫ్రిన్, (590 మార్కులు), బి. భావనసాయి (590 మార్కులు), జి. నందిని (590 మార్కులు), పి. భువనేష్ (590 మార్కులు), బి. యశ్విత్తా రెడ్డి (587 మార్కులు), ఎమ్. మౌనిక (583 మార్కులు), బి. యజ్ఞశ్రీ (580 మార్కులు), టి. హాసిని (580 మార్కులు) ఈ సందర్భంగా ఛైర్మన్ బి.వి. కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ ఇంతటి విజయాన్ని అందించినటువంటి ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు.పాఠశాల సి.ఇ.ఒ అలేఖ్య రెడ్డి విద్యార్థులను ప్రశంసించారు.

పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ

విశాలాంధ్ర-చిత్తూరు : మండలం లోని ప్రభుత్వ పాఠశాలలో మండలం లో ప్రథమ స్థానం 577 మార్కులతో సి.రెడ్డిరాణి ఉన్నత పాఠశాల ఏ.కొత్తకోట ,ద్వితీయ స్థానం సి.యశస్విని 563 జిఉన్నత పాఠశాల చౌడేపల్లి,తృతీయ స్థానంలో బి.మానస560 ఉన్నత పాఠశాల మర్రిమాకులపల్లి సాధించారు. మండలం లో నాలుగు పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత స్థాధించారు. అందులో ఏ.కొత్తకోట, మేకలచిన్నేపల్లి, దాదేపల్లి,కాటిపేరిలు ఉన్నాయి.

ఎస్ఎస్‌సి ఫలితాలలో శ్రీ చైతన్య విజయభేరి

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : 2023 24 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ముగ్గురు విద్యార్థులు అత్యధిక మార్కులు 598 సాధించి విజయకేతనం ఎగురవేశారని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ శ్రీమతి సీమ తెలిపారు. అదేవిధంగా 6 గురు విద్యార్థులు రెండవ అత్యధిక మార్కు 597, 15 మంది విద్యార్థులు మూడవ అత్యధిక మార్కు 596 మరియు 31 మంది విద్యార్థులు నాలగవ అత్యధిక మార్కు 595 సాధించారు. 524 మంది విద్యార్థులు 590 ఆ పైన మార్కులు, 2353 మంది విద్యార్థులు 580 ఆ పైన మార్కులు సాధించారని ఆమె తెలిపారు. అలాగే మాథ్స్ సబ్జెక్టులో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థులు 3370 మంది, సైన్స్ సబ్జెక్టులో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థులు 945 మంది, తెలుగు సబ్జెక్టులో 100కు 100 మార్కులు సాధించిన విద్యార్థులు 1745 మంది, మొత్తం 7394 మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో 100కు 100మార్కులు సాధించారు.అదేవిధంగా శ్రీ చైతన్య స్కూల్ సగటు మార్కు 600కు గాను 509, ఓవరాల్ పాస్ పర్సంటేజ్ 98.9 శాతం మరియు 132 బ్రాంచ్లు నూటికి నూరుశాతం ఫలితాలు సాధించాయి అని ఆమె తెలిపారు.శ్రీ చైతన్య సాధించిన ఇంతటి ఘనవిజయాలకు దరిదాపుల్లో కూడా మరే ఇతర విద్యాసంస్థ లేదు అని అదేవిధంగా గ్రేడ్ పాయింట్స్ అయినా లేక మార్కులైనా పదవ తరగతి ఫలితాలలో ఎల్లప్పుడూ శ్రీ చైతన్యనే అగ్రస్థానంలో నిలుస్తుందని శ్రీ చైతన్య స్కూల్ డైరెక్టర్ శ్రీమతి సీమ ఈ సందర్భంలో తెలియజేశారు.ఈ సందర్భంగా తిరుపతి జోన్ ఏ జి ఎం సురేష్ మాట్లాడుతూ తిరుపతి శ్రీ చైతన్య రాష్ట్రస్థాయిలోనే కాదు జాతీయ స్థాయిలోనూ ముందుంటుందని కొనియాడారు.తిరుపతి జోన్ నందు స్టేట్ టాప్ మార్కులు సాధించిన పి. సాయిలాస్య 598, యం. వర్నిక 597, జె. శ్రావణి 597, బి. లక్ష్మీప్రియ 595, జాన్ విక్టర్ 595, లక్ష్మీ తేజ 595, లక్ష్మీ మానస 595, కె. సాహిత్ 595, జోష్ణి 595, షేక్ రుహినాజ్ 595, మానస కృష్ణ 595.590 ఆపైన వచ్చిన విద్యార్థులు 40 మంది, 580 ఆపైన 147, 570 ఆపైన 175 మంది, 560 ఆపైన 192 మంది విద్యార్థులు ఘనవిజయం సాధించారని తెలియజేశారు. ఒత్తిడి లేని విద్యను విద్యార్థులకు అందించడమే, తమ విద్యాసంస్థల ధ్యేయమని విద్యార్థుల భవిష్యత్తుకు విజయ బాటలు వేయడమే శ్రీ చైతన్య లక్ష్యమని తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని, కోఆర్డినేటర్లును, ప్రిన్సిపాల్స్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

పది పరీక్ష ఫలితాల్లో 93 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర- సత్యవేడు: సోమవారం విడుదలైన టెన్త్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో సత్యవేడు మండలంలో 93 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక ఎంఈఓ రవి పేర్కొన్నారు.ఇందులో భాగంగానే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 77 మంది ఉత్తీర్ణత సాధించి,నూరు శాతం ఫలితాలు నమోదు అయ్యాయి.ఈ కళాశాలలో 600 మార్కులు గాను 583 మార్కులు సాధించి విద్యార్థి రమ్యశ్రీ మొదటి స్థానంలో నిలవగా, 576 మార్కులతో అబిష రెండో స్థానంలో,569 మార్కులతో రమ్య మూడో స్థానంలో నిలిచింది.అదేవిధంగా మహాత్మ జ్యోతిబాపూలే బాలురు గురుకుల పాఠశాల 70 మంది విద్యార్థులకు గాను 70 మంది ఉత్తీర్ణత సాధించి,నూరు శాతం నమోదయింది.ఈ పాఠశాలలో 568 మార్కులు సాధించి దీపక్ మొదటి స్థానంలో నిలిచారు.అలాగే మదనపాలెం పాళెం జడ్పీ హైస్కూల్లో 17 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 17 మంది ఉత్తీర్ణత సాధించి, నూరు శాతం ఫలితాలు నమోదు అయ్యాయి.ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 37 మంది పరీక్షలు రాయగా 35 మంది ఉత్తీర్ణత సాధించారు.సత్యవేడు బాలుర ఉన్నత పాఠశాలలో 90 మంది పరీక్షలు రాయగా 82 మంది ఉత్తీర్ణత సాధించారు. రాజగోపాల్ పురం జడ్పీ హైస్కూల్లో 47 మంది విద్యార్థులకు గాను 46 మంది ఉత్తీర్ణత సాధించారు.పివి పురం జడ్పీ హైస్కూల్లో 12 మందికి 12 మంది పాసయ్యారు.ఈ పాఠశాల కూడా నూరు శాతం ఫలితాలు సాధించింది.మదనంబేడు జడ్పీ ఉన్నత పాఠశాలలో 75 మంది గాను 63 మంది ఉత్తీర్ణత సాధించగా విద్యార్థి కీర్తన మొదటి స్థానంలో నిలిచింది.ఇరుగుళం జడ్పీ హైస్కూల్లో 68కి 58,దాస్కుప్పం జడ్పీ హైస్కూల్లో 44 కు 39, పుదుకుప్పం తమిళ పాఠశాలలో 29కి 28 మంది ఉత్తీర్ణత సాధించారు.అలాగే సన్ రైజ్ జూనియర్ కళాశాలలో 8 మంది విద్యార్థుల పరీక్షలు రాయగా 8 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో విద్యార్థి మోహిత్ 534 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలవగా,475 మార్కులతో విద్యార్థి అక్షయ, 464 మార్కులతో విద్యార్థి ఉబే మూడో స్థానంలో నిలిచారు.మాస్టర్ స్కూల్లో 586 మార్కులు సాధించి విద్యార్థి భూమిక మొదటి స్థానంలో నిలిచింది.

పది ఫలితాలలో ఎంజిఎం స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సోమవారం విడుదల చేసిన పదోతరగతి పరీక్షా ఫలితాలలో శ్రీకాళహస్తిలోని ఎంజిఎం స్కూల్ విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించి, నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. శ్రీకాళహస్తిలోని ఎంజిఎం స్కూల్ నందు పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన ఎంజిఎం స్కూల్ విద్యార్థుల అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుద్దూరు మయూర్ మాట్లాడుతూ పదోతరగతి పరీక్షా ఫలితాలలో శ్రీకాళహస్తిలోని ఎంజిఎం స్కూల్ విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారన్నారు. జి.రాఘవి 585/600 కి, డి. గగన శ్రీ 585/600కి, వై.మణికంఠ సాయి 577/600 కి, డి.బాలసుబ్రమణ్యం 577/600 కి,పి.శ్రావ్య 576/600 కి, యస్ సంజన 572/600 కి, సి.ప్రజ్వాల్ 571/600 అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు. అదేవిధంగా మా ఎంజిఎం విద్యార్థులు 500 పై గా 39 మంది విద్యార్థులు మార్కులు సాధించడం గమనార్హం అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుద్దూరు మయూర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంజిఎం యాజమాన్యానికి, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుద్దూరు మయూర్‌తోపాటు ఎంజిఎం స్కూల్ హెడ్మాస్టర్ ముని రత్నం నాయుడు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో శతకొట్టిన 'కాసాగార్డెన్'
99 శాతం విద్యార్థినులు ఏ గ్రేడ్ లో ఉత్తీర్ణత

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాష్ట్ర విద్యాశాఖ సోమవారం విడుదల చేసిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాసాగార్డెన్ గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించి కాసాగార్డెన్ ఖ్యాతిని చాటి చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరానికి గాను కాసాగార్డెన్ నుంచి మొత్తం 78 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, వీరిలో అందరూ ఉత్తీర్ణత సాధించారు. 77 మంది విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ఏ-గ్రేడ్ సాధించగా, ఒక్కరు మాత్రమే బి-గ్రేడ్ సాధించారు. 589 మార్కులతో కే.తులసి, 580 మార్కులతో ఆర్. కౌసల్య కాసాగార్డెన్ టాపర్లుగా నిలిచారు. వందశాతం ఉత్తీర్ణత సాధించి గురుకులానికి పేరు తీసుకువచ్చిన విద్యార్థినులను ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రభావతి, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం అభినందించింది. క్రమశిక్షణతో కూడిన గుణాత్మక విద్యను అందించడం ద్వారానే గురుకులం విద్యార్థినులు ఈ స్థాయి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

బిఎన్ కండ్రిగ పాఠశాల విద్యార్థుల విజయభేరి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు విజయభేరి మోగించారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన పదవ తరగతి ఫలితాలు లో మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులతో ఫలితాలు సాధించారు. బి.ఎన్.కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి ఫలితాలలో విజయభేరి మ్రోగించింది పాఠశాలలో 150 మంది విద్యార్థులు హాజరు కాగా 135 మంది ఉత్తీర్ణత సాధించారు. చెరివి దయానా 570, ధనుష్ 570 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా, జాహ్నవి 561 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది కుసుమ 558 మార్కులతో తృతీయ స్థానాలలో నిలించింది.500 మార్కులు పైన 15 మంది విద్యార్థులు సాధించగా పాఠశాల 91:3 శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య తెలియజేశారు. ప్రత్యేక దృష్టితో ఈ విజయం సాధించిన ఉపాధ్యాయులక అభినందనలు తెలిపారు.పది ఫలితాల్లో కల్లివెట్టు ప్రభంజనం మండలంలోని కల్లివెట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ సమాచారం అందిస్తూ పాఠశాల స్థాయిలో నవ్య దేవాంగ 578 మార్కులు, రేష్మ దేవాంగ 564 మార్కులు, సుప్రియ 539 మార్కులు, గణేష్ 510 మార్కులు సాధించారని మొత్తం 17 మంది విద్యార్థులకు గాను 16 మంది ఉత్తీర్ణత సాధించి 94 శాతం ఫలితాలతో పాఠశాల కీర్తిని పెంచారని ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 36 మంది విద్యార్థులకు 31 మంది పాసయ్యారు 86% ఉత్తీర్ణత సాధించారు. పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 66 మంది 61 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలలో పాసయ్యారు 93 శాతం ఉత్తీర్ణత సాధించారు. చల్లమాంబాపురం తమిళ్ విద్యార్థులు మందికి 13 మంది 13 పాసయ్యారు 100% ఉత్తీర్ణతసాధించారు. మిగిలిన మూడు ప్రైవేట్ పాఠశాలలో 100% మార్కులతో విద్యార్థులు పాసయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో వచ్చిన పదో తరగతి ఫలితాలపై మండల విద్యాశాఖ అధికారులు కే రవీంద్రనాథ్, ఆవల ముని సుబ్రహ్మణ్యం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

పేదింట పరిమళించిన విద్యాకుసుమం

విశాలాంధ్ర - వరదయ్యపాలెం :సోమవారం వెలువడిన పదోతరగతి పరీక్ష ఫలితాల్లో వరదయ్యపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతూన్న సీఎల్ఎన్ పల్లికి చెందిన బైని జనార్ధన్ నాగమణి దంపతుల కుమార్తె పల్లవి 589 మార్కులను సాధించి మండల టాపర్ గా నిలిచింది ఉన్నత చదువులు చదవాలనే ఆశయం ఉత్తమ మార్కులు సాధించాలనే పట్టుదల కృషి ఉంటే ప్రతిభకు పేదరికం అడ్డు కాదని నిరూపించింది పల్లవి తండ్రి జనార్ధన్ ఓ కంపెనీలో ఉద్యోగం చేస్తూ పిల్లలని చదువిస్తుండగ, తన చదువుల కోసం తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి ఉన్నతచదువుల తోనే పేదరికంను జయించవచ్చనే కసితో వరదయ్యపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కష్టపడి చదివి మంచి ఉత్తీర్ణతతో అత్యధిక మార్కులతో మండల టాపర్ గా నిలిచి తన తల్లిదండ్రుల కష్టానికి కానుకగా ఇచ్చింది పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులకు చదివిన పాఠశాలకు గర్వకారణంగా గుర్తింపు తీసుకువచ్చింది మండల టాపర్ గా నిలిచిన పల్లవిని ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు.

పదవ తరగతి ఫలితాల్లో ఎల్ఏపీ ప్రభంజనం

విశాలాంధ్ర - గూడూరు : పదవ తరగతి 2023-24 విద్యా సంవత్సరం పరీక్షా ఫలితాలలో గూడూరు సమీపంలోని లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ చరిత్ర సృష్టించింది. ఆ స్కూల్ లో పదవ తరగతి చదివే విద్యార్థులు వందశాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులు కావడం విశేషం. స్కూల్ టాపర్ గా ఎం. శ్రీవర్షిత 593 మార్కులు సాధించింది. ఎన్. సాయి సాత్విక్ 589, ఎ. మిథున్ శ్రీసాయి 587 మార్కులు సాధించి తర్వాతి స్థానంలో నిలిచారు. 51 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షకు హాజరుకాగా వారిలో 35 మంది 500 మార్కులకు పైగా సాధించారు. ఈ సందర్భంగా ఆ స్కూల్ కరెస్పాండెంట్ బీ. శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే 2024లో కూడా ఎల్ఏపీ స్కూల్ పదవ తరగతి పరీక్షలలో ప.రభంజనం సృష్టించిందన్నారు. 40 ఏళ్లుగా లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్ ఆదర్శవంతమైన పాఠశాలగా తీర్చిదిద్దామన్నారు. దీనికి నిదర్శనమే ఈ ఘన విజయమన్నారు. ఈ విజయానికి కారణమైన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ సుధేష్ణ, ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో

నాయుడుపేట నవాబ్ నారాయణ హై స్కూల్

విశాలాంధ్ర - నాయుడుపేట. సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నాయుడుపేట విద్యార్థులు మార్కుల వరదను పారించారు. కార్పొరేట్ స్కూళ్లతో పోటీపడి మరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మార్కులు సాధించడం ఈ సంవత్సరం విశేషం. నారాయణ హై స్కూల్ విద్యార్థి కీర్తిపాటి.యశ్వంత్ 600 మార్కులకు గాను 593 మార్కులు సాధించి నాయుడుపేట పట్టణంలో నెంబర్ వన్ గా నిలిచాడు. నారాయణ హై స్కూల్ మరో విద్యార్థి కూతురు కృష్ణ చైతన్య 592 మార్కులు సాధించి నాయుడుపేట టౌన్ సెకండ్ స్థానంలో నిలిచాడు. 592మార్కులు శ్రీ చైతన్య విద్యార్థిలు జి గణేష్,బి.ప్రీతి పాఠశాల నెంబర్ వన్ గాను టౌన్ సెకండ్ గాను సంయుక్తంగా నిలిచారు. 100% పరీక్ష ఫలితాలను నారాయణ, శ్రీ చైతన్య, నవోదయ, భాష పాఠశాలలు సాధించాయి. మేనకూరు ప్రభుత్వ జడ్పీ హైస్కూల్ నాసిన.సాయి కిషోర్ 591 మార్కు సాధించి కార్పొరేట్ పాఠశాలలకు,ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏమాత్రం తీసిపోమని నిరూపించారు. గత రెండు సంవత్సరాలుగా నాయుడుపేట నెంబర్ వన్ గా నిలుస్తున్న విజన్ హై స్కూల్ ఈ సంవత్సరం నెంబర్ వన్ స్థానాన్ని కోల్పోయారు.

నాల్గవ రోజు నాలుగు నామినేషన్లు దాఖలు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు శాసనసభ ఎన్నికల కోసం నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నాల్గవ రోజు నాలుగు నామినేషన్లు దాఖలు అయ్యాయని గంగాధర్ నెల్లూరు నియోజవర్గ అధికారి వెంకట శివ తెలిపారు. గ్యాస్ రవికుమార్ టిడిపి, రామరాజ అఖిలభారత జన సంగ్, రాము ఇండిపెండెంట్ , భాస్కర్ బహుజన్ సమాజ్ పార్టీ తరఫున తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రవి తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా

ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు

విశాలాంధ్ర పెళ్లకూరు:- మండలం లోని తాల్వాయిపాడు ఉన్నత పాఠశాలకు చెందిన. సువర్ణ 579 మార్కులతో పెళ్లకూరు మండలంలో ప్రథమ స్థానం సాధించి తన సత్తా చాటి ఆదర్శంగా నిలిచినది, జి.శివ చైతన్య తేజ 573 మార్కులతో మండల ద్విత స్థానంలోను, చెంబెడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని,ఎన్. నాగ తేజశ్రీ 565 మార్కులతో తృతీయ స్థానంలో మార్కులు సాధించి కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచినందుకు మండల విద్యాధికారి శంకరయ్య,ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఈ విద్యార్థిని , విద్యార్థులను అభినందించారు. ప్రైవేటు విద్యాసంస్థల కంటే ప్రభుత్వ పాఠశాలలో తక్కువేమి కాదని నిరూపించడం మా యొక్క లక్ష్యమని ఎంఈఓ తెలియజేశారు. ప్రతి పేద విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత శిఖరాలకు గొప్ప విద్యార్థులు ఉన్నారని ఎంఈఓ శంకరయ్యతెలియజేశారు.

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో

శ్రీ చైతన్య ప్రభంజనం

విశాలాంధ్ర - నాయుడుపేట రూరల్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన 2024 పదవ తరగతి పరీక్షా ఫలితాలలో నాయుడుపేట పట్టణ పరిధిలో గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాలలో చదువుతున్న జ్ఞానేష్, ప్రీతి 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి నాయుడుపేట పట్టణంలో విజయకేతనం ఎగరవేశారు. అదే విధంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు 78 మంది విద్యార్థులకు గాను 54 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించి విజయభేరి మోగించారు. వీరిని శ్రీ చైతన్య ఏజీఎం శ్రీకాంత్, పాఠశాల ప్రిన్సిపాల్ అంబటి రవీంద్ర అభినందించి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ శ్రీనివాసులు, ఇన్చార్జులు చిరంజీవి, ప్రేమ్ కుమార్, పాఠశాల సిబ్బంది, తల్లితండ్రులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాలలో

హిమజ విద్యాసంస్థ 98.6శాతం ఫలితాలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: పుత్తూరు పట్టణంలో హిమజ విద్య సంస్థ నందు పదవ తరగతి పరీక్షలో 98.6% ఫలితాలు సాధించారు హిమజా విద్యా సంస్థల చైర్మన్ ఎం సురేంద్ర రాజు తెలియజేశారు పరీక్షలో టి సి దీపిక 585/600 మార్కులతో ప్రథమ స్థానం.బి. యం.సుజాత579/600 మార్కులతో ద్వితీయ స్థానం. యం. జి. దీపక్ 576/600 మార్కులతో తృత్యాస్థానం నిలిచారు 75 మంది విద్యార్థులకు 36 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారు హిమజ చైర్మన్ యం.సురేంద్ర రాజు కరెస్పాండెంట్ యం నిశిదా రాజు అకాడమిక్ డైరెక్టర్.యం. రేష్మ హిమజ ప్రిన్సాల్ ఈ దీప ప్రధానోపాధ్యాయులు తేజోవతి విద్యార్థులను ఇతర ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. హిమజ చైర్మన్ యం.సురేంద్రరాజు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల విజయ దుందుభి

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ : ఏపీ టెన్త్ ఫలితాలలో నారాయణ విద్యార్థులు విజయ దుందుభి మోగించారని డిజిఎం కొండలరావు,డీన్ శ్రీనివాసులు, ఏజిఎం కిషోర్ తెలిపారు. 598 మార్కులతో హర్షిత్ స్టేట్ సెకండ్ టాపర్గా నిలిచి నారాయణ విద్యాసంస్థల విజయానికి ప్రత్యేకగా నిలిచాడని మొత్తం 137 మంది విద్యార్థులలో 500 మార్కులు పైగా 130 మందికి రావడం సమస్త గొప్పతనానికి నిదర్శనమన్నారు. అత్యధిక ఫలితాలు సాధించిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ వంశీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ సంస్థల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థికి 534 మార్కులు

విశాలాంధ్ర - వి.కోట: సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన పదవ తరగతి పరీక్షల్లో మండలంలోని ప్రభుత్వ ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. అన్సర్ బాష తెలిపారు.ఫిరోజ్ అహ్మద్ కుమార్తె సాదియా 534/600 సాధించగా ఆదం బేగ్ కుమార్తె అఫ్రిన్ తాజ్ 512/600 సాధించారన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఫలితాలు రావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వన్స్ అగైన్ వాణీ విక్టరీ

విశాలాంధ్ర - వి. కోట: రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం విడుదలైన పదవ తరగతి పరీక్షల ఫలితాలలో స్థానిక వాణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు వన్స్ అగైన్వ విక్టరీ అంటూ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ బాలగురునాధ్ అన్నారు. 600 మార్కులకు గాను 589 మార్కులతో పాఠశాల మరో సారి మండల ఫస్ట్ గా నిలిచిందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులలో జయశ్రీ 589/600 చైతన్య కుమార్ 578/600 జైనబ్ కుల్సుం 572/600 లోధీ నేహా అలీ ఖాన్ 571/600 లు ఉండగ పాఠశాలలో 40 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 40 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన పాఠశాల గా నిలిచిందన్నారు. నలభై మంది విద్యార్థులకు గాను పదహైదు మంది విద్యార్థులు 550 కు పైగా అలాగే 27 మంది విద్యార్థులు 500 కు పైగా మార్కులు సాధించారన్నారు. అలాగే మ్యాదమేటిక్స్ లో ముగ్గురు విద్యార్థులు 100/100 మార్కులు తెచ్చుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ బాలగురునాధ్ మాట్లాడుతూ స్టేట్ సిలబస్ 2023-24 సంవత్సరం తో ఆఖరని 2024-25 వ సంవత్సరం నుండి ఇక పై పాఠశాలలో సి బిఎస్ఇ సిలబస్ తో విద్యాభ్యాసం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది షెడ్రాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండలంలో 79 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం మండలంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 79 శాతం పాస్ అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఏం విజయ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల టాపరుగా కార్వేటినగరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి కె యశ్వంత్ 588 మార్కులు సాధించడం జరిగిందన్నారు. అలాగే మండల ద్వితీయ టాపర్గా శ్రీ లక్ష్మీ నరసింహ ఉన్నత పాఠశాల విద్యార్థి పి వాసవి 582 మార్కులు సాధించారు. మండల తృతీయ టాపర్గా సిఎస్ఐ ఉన్నత పాఠశాల కొల్లాగుంట విద్యార్థి నమీనా 573 మార్కులు సాధించారు, స్వామి వివేకానంద పాఠశాల కత్తిరిపల్లి విద్యార్థి హరీష్ 55 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు రావడానికి ఆయా హెచ్ఎంలు, ఉపాధ్యాయుల అభినందనీయమన్నారు. మండలంలో పదవ తరగతిలో 79 శాతం రావడం. సంతోషకరమన్నారు

మండల పదోవ తరగతి 95 శాతం ఉత్తీర్ణత

విశాలాంధ్ర - సదుం : రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో సదుం మండలంలో అన్ని పాఠశాలలో కలిపి 95శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారులు శ్రీరాములు, దామోదర్ లు తెలిపారు. అదేవిధంగా స్థానిక మహాత్మా జ్యోతి పూలే బీసీ గురుకుల పాఠశాలలో 77 మందికి 77 మంది పాసై 100శాతం పలితాలు సాధించారు. అందులో 76 మంది ప్రథమ శ్రేణులు ఉత్తీర్ణత పొందారు . గురుకుల పాఠశాలలో 100శాతం సాధించడం వరుసగా ఐదవ సారి.ఆ పాఠశాల విద్యార్థి ఏ. మనీ 589 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించారు. అదేవిధంగా చెరుకువారిపల్లె 95శాతం ,పాల మంద 87శాతం, బూరగమంద 84శాతం, సదుం 92 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు చెప్పారు. సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కృష్ణ తేజ 572 మార్కులతో ద్వితీయ స్థానం ,పాల మంద జిల్లా పరిషత్ ఉన్న ఉన్నత పాఠశాల చెందిన మనోజ్ 561 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డిని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులను మంచి ఉత్తీర్ణత సాధించినందుకు పలువురు అభినందించారు.

నారాయణ పాఠశాల ప్రభంజనం

విశాలాంధ్ర - వెంకటగిరి: వెంకటగిరిలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారువరుసగా 3వ సారి కూడా 590 కి పైగా మార్కులతో 3 సంవత్సరాలు గా వెంకటగిరి నారాయణ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం2023-2024 విద్యా సంవత్సరంలో 591 మార్కులతో 2 విద్యార్థులు హ్యాట్రిక్ 590 మార్కులు విద్యార్థులు సాధించినట్లు పాఠశాల ప్రిన్స్‌పాల్ తెలిపారు.

సమిష్టిగా పనిచేద్దాం ..... పులివర్తి నానిని గెలిపిద్దాం

ఆత్మీయ సమావేశంలో డాలర్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర- తిరుపతి రూరల్ :చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ పులివర్తి నాని గెలుపుకు సమిష్టిగా కష్టపడి పనిచేసి గెలిపిద్దామని టీడీపీ నేత,డాలర్స్ గ్రూపు అధినేత డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు.తిరుపతి రూరల్ మండల పరిధిలోని కాలూరు కూడలిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో టీడీపీ, జనసేన బీజేపీ నాయకులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆత్మీయ సమావేశంలో డాలర్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒక దిక్సూచి లాంటి వ్యక్తిని,యువత మేల్కొని టీడీపీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.పదేళ్ల చెవిరెడ్డి పాలనలో చంద్రగిరి నియోజకవర్గం 20ఏళ్ళ వెనక్కి వెళ్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం..భూకబ్జాలు మట్టి,ఇసుక, మాఫియా,భూ కబ్జాలు ఎక్కువ అయ్యాయని విమర్శించారు. పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ నేను కూడా రెడ్డి కులస్తురాలుని రెడ్డి కులస్తులు అందరూ కూడా గొప్ప మనసుతో నా భర్త పులివర్తి వెంకట మణి ప్రసాద్ (నాని) మే 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దేవర మనోహర్ మాట్లాడుతూ చంద్రగిరి కోటపై టీడీపీ జెండా ఎగరవేయడానికి ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేయాలని పిలుపునిచ్చారు.బీజేపీ నియోజకవర్గ సమన్వయకర్త పురుషోత్తం నాయుడు మాట్లాడుతూ ఎన్నికలలో అక్రమాలకు పాల్పడితే సి విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయాలని కోరారు. పులివర్తి వినీల్ మాట్లాడుతూ మా కుటుంబం చంద్రగిరి నియోజకవర్గానికి లోకల్..... మీకందరికీ అందు బాటులో ఉంటాం...మా నాన్నను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి యువత భారీ సంఖ్యలో టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండలాల టీడీపీ అధ్యక్షులు ఏ.ఈశ్వర్ రెడ్డి,ఎం. తిరుమలరెడ్డి, నాగరాజు నాయుడు,మురళి,వి. సుబ్రహ్మణ్యం నాయుడు,ఎస్. గౌస్ బాషా,శివ కోటిరెడ్డి,వి.రమేష్, టి.మురళీధర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ద్విచక్ర వాహనం యువకుడు మృతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఎదురుగా వెళ్తున్న లారీని ఓవర్‌టేక్ చేయబోయాడు. వేగంగా వెళ్తూ ఓవర్‌టేక్ చేశాను. అనుకుంటూ లారీని వెనకవైపు ఢీకొట్టాడు. దీంతో అదుపుతప్పిన బైక్ డివైడర్‌ను ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయం కావడంతో యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందిన ఘటన సోమవారం తిరుపతి రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పూతలపట్టు నాయుడుపేట జాతీయరహదారిపై బాలాజీ డెయిరీ సమీపంలో చోటు చేసుకుంది. తిరుపతి రూరల్ మండలం మల్లంగుంట అంబేద్కర్‌కాలనీకి చెందిన దిలీప్(32) బైక్‌పై రామానుజపల్లి సర్కిల్ నుంచి వేదాంతపురం సర్కిల్ వైపు వస్తున్నాడు. బాలాజీ డెయిరీ సమీపంలో ముందు వెళ్తున్న లారీని అధిగమించేందుకు వేగంగా వెళ్లాడు.చివరి నిమిషంలో లారీని వెనక వైపు ఢీకొట్టాడు.దీంతో అదుపుతప్పి బైక్‌పై నుంచి కిందపడ్డాడు.రోడ్డుపై 50 అడుగుల పల్టీలు కొడుతూ డివైడర్‌కు తల బలంగా తగిలింది.దీంతో తల పగిలి తీవ్ర రక్త స్రావం అయింది.అక్కడి అక్కడే మృతి చెందాడు.స్థానికులు తిరుపతి రూరల్ పోలీసులకు సమాచారం అందించారు.చనిపోయిన వ్యక్తి ఎవరు అని దాదాపు రెండు గంటల వరకు గుర్తించలేదు.స్థానికులు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు.మృతి చెందిన వ్యక్తి దిలీప్‌గా గుర్తించారు.పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి ఎస్వీ మెడికల్ మార్చురీకి తరలించారు.లారీని ఢీకొని యువకుడు చనిపోవడంతో లారీ డ్రైవర్ వాహనాన్ని పక్కన పెట్టి పరార్ అయ్యాడు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తిరుపతి రూరల్ సీఐ తమీమ్ అహ్మద్ తెలిపారు.

ఉపాధ్యాయుడికి పదవీ విరమణ సన్మానం

విశాలాంధ్ర-గంగవరం : గంగవరం మండలం పాత కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఈ నెల చివరన పదవీ విరమణ పొందుతున్న పి.పట్టాభి రామయ్యకి మండల ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమం దంపతులకు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ఎం.ఈ. ఓ.వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడుతూ.....పట్టాభిరామయ్య మండలంలో పనిచేసిన కాలం తక్కువే అయినా విద్యార్థులను తీర్చిదిద్దిన విధానం చాలా బాగుందన్నారు.పట్టాభిరామయ్య బోధనా పద్ధతులు పిల్లలకు ఎంతగానో ఉపయోగ పడ్డాయన్నారు.

గోపాలన్న పాలన కోసం ఆశీర్వదించి గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మళ్లీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలన రావాలని కోరుకుంటున్నారని, అందుకోసం ఆయన వారసుడిగా గోపాలన్న పాలన మళ్లీ మీ ముందుకు తీసుకువస్తానని, అందుకు మీరందరూ శ్రీకాళహస్తి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శ్రీకాళహస్తి పట్టణం లోని 18,20,21,22వ వార్డుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సోమవారం ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ప్రచారంలో ఓటర్లు తమకు ఈ ఐదేళ్లలో జరిగిన అన్యాయాలను సుధీర్ రెడ్డికి వివరిస్తూ మహిళలు హారతులతో స్వాగతం పలుకుతున్నారు. సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారని, అవినీతి అరాచక పాలన సాగిస్తున్న వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో బలంగా ఉందని చెప్పారు. ప్రజలకు సేవచేసే వాలంటీర్లను ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించమన్నారు. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారని, వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ చంద్ర బాబు హామీ ఇచ్చారని, దయచేసి వైసిపి నాయకుల బెదిరింపులకు వాలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, కాసారం రమేష్, రామకృష్ణ, మీర్జ, సుమతి, నివేదిత, చాన్ బాషా, లక్మామనేని మధు, బాబు రెడ్డి, బుజ్జి, ఉమేష్ రావు, హబీబ్, ప్రసాద్, మహమ్మద్, సంపత్, జాకీర్, అథిల్, ఆశీఫ్, అనూష, శేఖర్, శివ, హాజీమ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుతో అవినీతిపై వేటు వేయండి : బొజ్జల

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఓటుతో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అవినీతిపై ఒక్క వేటు వేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి యువతకు పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని రాజీవ్ నగర్ కు చెందిన 200 మంది యువకులు సోమవారం టీడీపీలో చేరారు. వీరిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, నవీన్ ముఖ్యులుగా ఉన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో యువతకు టీడీపీ కండువాలు కప్పి సుధీర్ రెడ్డి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న యువత అవినీతి పరులుకు ఓటు వేయాలా..! లేక అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలా తేల్చుకోవాలని సూచించారు.

ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించండి

శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇంఛార్జి వినుత కోటా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇంఛార్జి వినుత కోటా సోమవారం ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి వినుత కోటా తొట్టంబేడు మండలం, పెద్ద సింగమల, గురుకులపాలెం, గాబచేను, కొమ్మనుగుంట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే స్థానానికి సైకిల్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని, పార్లమెంట్ స్థానానికి కమలం గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కరిస్తామని ప్రజలకి హామీ ఇచ్చారు. ఎన్‌డిఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ప్రతిరోజు ఎన్నికల ప్రచారంలో టీడీపీ-జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పేట చంద్ర శేఖర్, నాయకులు తేజ, శీను, టీడీపీ నాయకులు విజయ్ కుమార్, గోవర్ధన్ నాయుడు గుర్రప్ప , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి టిడిపి కృషి : సుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : బిసిల అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కృషి చేసిందని, గాండ్ల కులస్తుల సంక్షేమమే పార్టీ ధ్యేయమని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గాండ్ల కులస్తుల సాధికారతకు తెలుగుదేశం పార్టీ కృతనిశ్చయంతో ఉన్నదని సుధీర్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన బిసి డిక్లరేషన్ లో భాగంగా గాండ్ల కులస్తులకు ప్రకటించిన హామీలను ప్రజలలోకి తీసుకెళ్లడానికి తెలుగు దేశం పార్టీ గాండ్ల, తెలకుల బిసి సాధికార సమితి రూపొందించిన డిక్లరేషన్ కరపత్రాలను సోమవారం సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన గాండ్ల కులస్తులకు 4000 పెన్షన్ అందజేస్తామని, ఎన్నికల్లో పోటీ చేయలేని వర్గాలకు నామినేటడ్ పోస్టుల్లో అవకాశం కల్పిస్తామని, జనాభా దామాషా ప్రకారం కార్పొరేషన్ నిధులు విరివిగా స్వయం ఉపాధి రుణాలు అందజేస్తాం, దేవాలయాలలో వినియోగించే నూనె కాంట్రాక్టులు గాండ్ల కులస్తులకే కేటాయిస్తామన్నారు. నూనెల అమ్మకానికి ప్రత్యేకంగా షాపులు కేటాయించి ప్రోత్సహిస్తాం, విద్యుత్ గానుగులకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రాయితీ కల్పిస్తామన్నారు. రాబోయే ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన పోటీ చేస్తున్న బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అనే తనకు మీ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి అఖండ విజయాన్ని అందించమని ప్రతి ఒక్క గాండ్ల కుటుంబ సభ్యులను ప్రార్థిస్తున్నానని సుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి గుమ్మడిపూడి దశరథ ఆచారి, రాష్ట్ర సభ్యులు గాండ్ల, తెలికుల సాధికార సమితి కన్నావరం హరిబాబు, 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ గాండ్ల గిరిధర్, ఏర్పేడు మండల మాజీ ఎంపీపీ గాండ్ల మురుగన్, పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు గాండ్ల సిద్దులయ్య, గాండ్ల నిరంజన్, గాండ్ల రమేష్, గాండ్ల రవి, లక్ష్మనేని మధు నాయుడు, జయకృష్ణ యాదవ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

రూరల్ మండలంలో ప్రచారం నిర్వహించిన నేదురుమల్లి

విశాలాంధ్ర-వెంకటగిరి: తిరుపతిజిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి నియోజకవర్గంలోని వెంకటగిరి రూరల్ మండలంలో పారువోలు హరిజనవాద, కొత్తూరు, పార్వల్ మెయిన్, గ్రామపంచాయతీలలో రోడ్ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రామ్ కుమార్ రెడ్డి ఆ గ్రామ పంచాయతీ ప్రజలు ఘనంగా స్వాగతించినారు. అనంతరం రోడ్ షోలో పాల్గొన్నారు.... రోడ్ షోలో రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేది నేనేనని నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే అభివృద్ధిని 5 సంవత్సరాలలో పరుగులు తీయిస్తానని చెప్పారు.. ఈ కార్యక్రమంలో వెంకటగిరి రాజా సర్వజ్ఞ కుమార యాచంద్ర మస్తాన్ యాదవ్ కలిమిలి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు

పులివర్తి నాని గెలుపు కోసం మేము సైతం

విశాలాంధ్ర - చంద్రగిరి: వారంతా గృహిణులు గడప దాటి బయట ప్రపంచం తెలియని మహిళలు అయినా పులివర్తి నాని గెలుపు కోసం మేము సైతం అంటూ స్వచ్ఛందంగా వెళ్ళి ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. భావితరాల పిల్లల భవిష్యత్ ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్ పాలనలో పెద్దపెద్ద చదువులు చదివిన విద్యార్థులంతా ఉద్యోగ ఉపాధి దొరకక ఇంటి వద్దనే ఉంటూ గంజాయి మత్తు పదార్థాలకు బానిసలై తల్లిదండ్రులకు భారం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్కగార్ల కాలనీ, నారావారిపల్లి, ముంగిలిట్టు, తదితర గ్రామాలకు చెందిన మహిళలంతా స్వచ్ఛందంగా పార్టీ ప్రమేయం లేకుండా చంద్రగిరి ఇందిరమ్మ కాలనీలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. గత ఎన్నికల్లో ప్రతి ఏటా జాబ్ కాలండర్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్న జగన్ మెగా డి.ఎస్.సి కాకుండా దగా డి.ఎస్.సి ని ఎన్నికల నోటిఫికేషన్ ముందు ప్రవేశపెట్టి నిరుద్యోగ యువతను మోసం చేశారన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు అభయ హస్తం పథకంలో జమ చేసిన డబ్బులు వైయస్ జగన్ దోచుకొని మహిళలను నిట్ట నిలువునా ముంచేసారని తెలిపారు. బటన్ నొక్కడే కానీ సంబంధిత పథకాలకు సంబంధించిన డబ్బులు మహిళల ఖాతాలో జమ కావటం లేదని ఆసరా బటన్ నొక్కి నెలల గడుస్తున్నా ఇప్పటివరకు 50 శాతం మంది మహిళల ఖాతాలో ఒక్క రూపాయి కూడా జమ చేయకుండా మోసం చేసినట్టు తెలిపారు. దసలవారీగా మద్యపానం నిషేధిస్తాం అని జగన్ తమ సొంత జె బ్రాండ్లతో చీప్ లిక్కర్ తీసుకొచ్చి అనేక మంది మద్యం ప్రియుల ప్రాణా లు తీసి ఆడ పడుచుల తాళి బొట్టు తెంచారని మహిళలకు వివరించారు. కరెంటు బస్సు గ్యాస్ చార్జీలు, నిత్యావసర ధరలు పెంచటంతో సామాన్యులు ఐతేపల్లి యెత్తు ఐపూట గడవడం దుర్భరమైందన్నారు. జగన్ ప్రభుత్వంలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలతో మహిళలకు భద్రత లేకుండా పోయిందన్నారు. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహిళ క్షేమంగా వెళ్లి తిరిగి వస్తుందనే నమ్మకం లేకపోవడం దురదృష్టకరమన్నారు. పాలన చేతకాని వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టం చేశారని రామన్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓటేసి పాలనాదక్షుడైన నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకొని పులివర్తి నానిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని చంద్రగిరిని అభివృద్ధి చేసుకుందామని వారు పిలుపునిచ్చారు. ఇప్పటిసి మాజీ సభ్యురాలు బాపనపట్టు అమ్ములు, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు నవనీతమ్మ, వరలక్ష్మి , సునీత, ధనమ్మ, రేణుక, నాయుడమ్మ, చిన్నపాపమ్మ, రాధ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

వైభవంగా శ్రీవారి స్నపనతిరుమంజనం

- నేడు పౌర్ణమి గరుడసేవ రద్దు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలలోని వసంతోత్సవ మండపంలో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలలో భాగంగా రెండవ రోజైన సోమవారం శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీమలయప్పస్వామివారికి స్నపన తిరుమంజనం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు. ఆ తరువాత స్వామి, అమ్మవార్లు సాయంత్రం అక్కడినుండి బయల్దేరి ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్‌స్వామి,శ్రీ చిన్న జీయర్ స్వామి, ఈవో ఎవి.ధర్మారెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఏప్రిల్ 23న పౌర్ణమి గరుడసేవ రద్దు : శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 23వ తేదీన పౌర్ణమి గరుడసేవను టీటీడీ రద్దు చేసింది. ప్రతినెలా పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. శ్రీవారి వార్షిక వసంతోత్సవాలు జరుగుతున్న కారణంగా పౌర్ణమి గరుడసేవ రద్దయింది. ఈ విషయాన్ని భక్తులు గమనించగలరు.

ఏప్రిల్ 4 వరకు ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ సమర్పణ గడువు పెంపు

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర- తిరుపతి : సాధారణ ఎన్నికల విధులలో భాగమైన ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్ సమర్పణ తేదీ ఏప్రిల్ 24వ తేదీ వరకు గడువు పెంపు చేయడమైనది అని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.తిరుపతి జిల్లాలో పనిచేస్తూ సాధారణ ఎన్నికలలో భాగమైన ఉద్యోగస్తులు ఈ నెల ఏప్రిల్ 24వ తారీఖు వరకు ఫారం-12 నందు పోస్టల్ బ్యాలెట్ సమర్పణకు గడువు పెంపు చేయడమైనదని, సదరు ప్రతిపాదనలు సంబంధిత తహశీల్దార్ కార్యాలయములో సమర్పించుటకు అవకాశము ఉన్నదని, ఈ అవకాశమును అందరు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకుని, తాము విధులు నిర్వర్తిస్తున్న మండల తహశీల్దార్ కార్యాలయము నందు ఫారం-12 ప్రతిపాదనలు అందజేయగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

1 నుంచి విద్యార్థులకు 'సమ్మర్ రీడింగ్'

- జిల్లా విద్యాశాఖాధికారి శేఖర్

విశాలాంధ్ర-తిరుపతి: రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు ఈ నెల 24వ తేదీ నుంచి వేసవి సెలవులు ప్రకటించిన నేపథ్యంలో వచ్చే నెల 1వ తేదీ నుంచి జూన్ నెల 10వ తేదీ వరకు 3 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఇంటి వద్దనే 'సమ్మర్ రీడింగ్' కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు 2,03,277 గ్రంథాలయ పుస్తకాలు అందచేసినట్లు ఆయన తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు చదివే అలవాటు, పఠనాశక్తిని పెంపొందించుకోవడానికి గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఇది విద్యార్థుల జ్ఞాన సముపార్జనకు ఎంతో ఉపయోగపడుతుందని విద్యాశాఖాధికారి శేఖర్ అభిప్రాయపడ్డారు. సమ్మర్ రీడింగ్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల సాయంతో పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

ముక్కంటికి బంగారు ఆభరణాలు వితరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామికి తిరుపతికి చెందిన డి.లలిత కుమారుడు హరికృష్ణ అనే భక్తుడు సోమవారం రూ.1.30 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలు విరాళంగా అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈ ఆభరణాలు స్వీకరిం చారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

విధుల్లో పాల్గొనే విలేఖరులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

విశాలాంధ్ర - తిరుపతి: 2024 సాధారణ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో విధుల్లో పాల్గొనే విలేఖర్లకు ఎలక్షన్ కమీషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కల్పించడం జరిగింది. పోలింగ్ రోజున ఎన్నికల సరళి పరిశీలించేందుకు ఎలక్షన్ అథారిటీ లేఖలు (మీడియా పాసులు) కోసం ప్రతిపాదించిన విలేఖర్లు మాత్రమే ఫార్మ్-12డి ని పూర్తి చేసి 23-04-2024వ తేది సాయంత్రం 5 గంటల లోపు తిరుపతి కలెక్టరేట్ లోని సమాచార శాఖ కార్యాలయపు పుల్లయ్య, ఎ.వి.ఎస్/ సుధాకర్, రికార్డ్ అసిస్టెంట్ కు మీడియా సెంటర్ నందు అందజేయగలరు.వాటిని సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపి పోస్టల్ బ్యాలెట్ లు పొంది వాటిని సంబంధిత విలేఖరులకు అందించడం జరుగుతుంది. 12డి ఫారంతో పాటు ఓటర్ ఐడి. కార్డు, అక్రిడిటేషన్ నకలు, ఆధార్ జత చేయాలన్నారు. పార్లమెంటు, శాసనసభకు వేరువేరుగా 12 డి ఫారమ్స్ అందజేయాన్నారు. పైన తెలియజేసిన ఓటర్ ఐడి, అక్రిడిటేషన్ కార్డు, ఆధార్ కార్డు నకలు కాపీలు ప్రతి 12-డి ఫార్మ్ కు జత చేయాలని 12 డి ఫారములో పార్ట్ -2 నందు జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సంతకం చేస్తారు. ఎట్టి పరిస్థి తుల్లోనూ 12డి ఫార్మ్ తేది.23-04-2024 సాయంత్రం 5 గంటలలోపు మీడియా సెంటర్ నందు పుల్లయ్య, ఎ.వి.ఎస్/ సుధాకర్, రికార్డ్ అసిస్టెం ట్ కు అందించి సహకరించాలన్నారు. జిల్లా కలెక్టర్‌సూచన మేరకు వివరాలు తెలియజేశారు. ఈ విషయమై అందరూ సహకరించాలన్నారు.

ఎన్నికల కమిషన్ నిబంధనలు టైంలైన్ మేరకు పూర్తి సన్నద్ధతతో నిర్వహించాలి

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర- తిరుపతి : నోడల్ అధికారులు వారి సంబంధిత విధులపై నోడల్ అధికారులు తమ విధులను సమర్థవంతంగా ఎన్నికల కమిషన్ నిబంధనలు, టైం లైన్ మేరకు పూర్తి సన్నద్ధతతో నిర్వహించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ నోడల్ అధికారులతో మాట్లాడుతూ ముందుగా ఈవిఎం సెకండ్ ర్యాండమైజేషన్ పక్కాగా చేపట్టాలని, అలాగే పి.ఓ, ఎ.పి.ఓ లకు, ఇతర పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఏర్పాటుకు వెన్యూ, మాస్టర్ ట్రైనర్లను గుర్తించి పక్కాగా చేపట్టాలని సూచించారు. ఎన్నికల సామాగ్రి సంబంధించి పోలింగ్ సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ చేసేప్పుడు అందజేసే అంశాలు, పోలింగ్ అయిన తర్వాత రిసెప్షన్ కేంద్రంలో సమర్పించాల్సిన అంశాలకు చెక్ లిస్ట్ సిద్ధం చేసి దాని మేరకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవిఎం సెకండ్ ర్యాండమైజేషన్ మే 1 న ఆర్ఓ ల పరిధిలో జరగాలని, ఈవిఎం కమిషనింగ్ మే 3, 4 తేదీలలో నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. మార్చ్ ఎలక్టోరల్ రోల్ సకాలంలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్వీప్ కార్యక్రమ నిర్వహణ ప్రణాళికల మేరకు చేపట్టాలని సూచించారు. ఎపిక్ కార్డుల పంపిణీ పెండింగ్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని పూర్తి స్థాయిలో జరగాలని అన్నారు. ఈటిబిపిఎస్ సంసిద్ధంగా టైం లైన్ మేరకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధులు కేటాయించబడిన అధికారులు, అత్యవసర సేవల శాఖలు తదితరాలపై నిర్దేశిత షెడ్యూల్ మేరకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం ఈ నెల 24 తేదీ నాటికి అందేలా చూడాలని ఆదేశించారు. కమ్యూనికేషన్ ప్లాన్ నోడల్ అధికారి తద మండల పరిధిలోని ఐరకం దీనిలో క మ్యూనికేషన్ సక్రమంగా ఉండడానికి ప్రణాళికలు ఉండాలని అన్నారు. ఓటర్ హెల్ప్ లైన్, ఎన్జివిఎస్ హెల్ప్ లైన్, సీ విజిల్ సకాలంలో హాజరు అవుతున్నామని అధికారులు కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆడిటోరియంలో పాపులేషన్ స్టడీస్ మరియు సోషల్ వర్క్ విభాగాధిపతి ఆచార్య చంద్రశేఖరయ్యా మరియు మహిళా అధ్యయన మరియు విస్తరణ కేంద్రం డైరెక్టర్ ఆచార్య సాయి సుజాత ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్యాన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్ రీసెర్చ్ తిరుపతి వారి సౌజన్యంతో శ్రీనివాస ఆడిటోరి యంలో ఈరోజు అనగా సోమవారం క్యాన్సర్ మరియు హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ ప్రిన్సిపల్ ఆచార్య జి పద్మనాభం వారు మాట్లాడుతూ మనిషి మనుగడకు ఆరోగ్యమే మహాభాగ్యం మన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్వీయూ వైస్ ఛాన్సర్ ఆచార్య వి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఏ వ్యాధి నుంచి అయినా ముందు మనిషి కోలుకోవటం ముఖ్యం చికిత్స నివారణ ఉత్తమమని పేర్కొన్నారు మనిషి ఆత్మస్థై ర్యంతో ప్రకృతి తో పాటు వ్యాధులను కూడా నియంత్రించగలడు ముందు తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవాలని అన్నారు తర్వాత సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సాయి సుజాత మాట్లాడుతూ క్యాన్సర్ పై అవగాహన ఆవశ్యకతను వివరిస్తూ మహిళలు ఎక్కువగా సర్వికల్ క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్త పడాలని అన్నారు పొగాకు వాడకం వలన 95% ప్రజలు ఊపిరితిత్తుల క్యాన్సర్ కు గురవుతున్నారు అన్నారు తర్వాత టాటా క్యాన్సర్ హాస్పిటల్ హెచ్ఓడి సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ ప్రశా ంత్ మాట్లాడుతూ ఇండియాలో ఓరల్ క్యాన్సర్లు జపాన్లో థైరాయిడ్ క్యాన్సర్లు ఎక్కువగా నమోదవుతున్నాయి క్యాన్సర్ అంటువ్యాధి కాదు మరియు 70 నుండి 80 శాతం వరకు చికిత్స వలన క్యాన్సర్ వ్యాధిని జయిస్తున్నారు అన్నారు అనంతరం టాటా క్యాన్సర్ హాస్పిటల్ మెడికల్ ఆంకాలజీ లక్ష్మీ సంధ్య మాట్లాడుతూ భారత దేశంలో ప్రతి 12 మంది మహిళలలో ఒక్కరు రొమ్ము క్యాన్సర్ తో బాధపడుతున్నారు మరియు ఎనిమిది మంది మహిళల్లో ఒకరు గర్భాశయం ముఖ ద్వార క్యాన్సర్ బారిన పడుతున్నారు అని తెలియ జేశారు. వీటిని అధిగమించడానికి వ్యక్తిగత శుభ్రత అవసరమని చెప్పారు ఇందుకు తొమ్మిది సంవత్సరాలు వయస్సు పూర్తయిన వారు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని వయసు ఆధారంగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేసుకోవడం ఎంతో అవసరమన్నారు ఈ కార్యక్రమంలో ఈసీ మెంబర్ ఆచార్య సుమ కిరణ్, ప్రోగ్రాం మేనేజర్ హేమంత్ కుమార్ ఎస్ డి హెచ్ ఆర్ కళాశాల సీకాం కళాశాల ఎమరాల్డ్స్ కళా శాల శ్రీ పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు అదేవిధంగా యూనివర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు అధ్యాపకులు మరియు అకాడమిక్ కన్సల్టెంట్ లో శ్రీలత కిషోరి జగదీశ్వరి రాజ రాజేశ్వరి సునీత రీనా రమణ కెవి సునీల్ కుమార్ కోదండరామిరెడ్డి శివప్ప పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫలితాలలో టీటీడీ పాఠశాలల విజయ దుందుభి

- విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించిన ఈవో, జేఈవో, డీఈవో

విశాలాంధ్ర- తిరుపతి : ఈ ఏడాది మార్చి నెలలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో టీటీడీ విద్యా సంస్థలు విజయ దుందుభి మోగించాయి. టీటీడీ యాజమాన్యం చక్కటి వసతులు కల్పించడం, అధికారులు, ఉపాధ్యాయులు బోధనపై ప్రత్యేక శ్రద్ధ చూపడంతో ఉత్తమ ఫలితాలు వచ్చాయి.టీటీడీ జనరల్ పాఠశాలలు సరాసరి 98% ఉత్తీర్ణత సాధించాయి. తిరుపతి, భీమవరం బధిర పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.కార్పొరేట్ పాఠశాలలతో పోటీ పడి తిరుపతి లోని శ్రీ వేంకటేశ్వర హై స్కూల్ లో589,585,582 మార్కులు, శ్రీ కోదండ రామస్వామి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 585,583,582 మార్కులు విద్యార్థులు సాధించారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర హై స్కూల్ విద్యార్థులు 581 మార్కులు సాధించి టీటీడీ పాఠశాల ప్రతిష్టను మరింత ఇనుమడిప చేశారు.తిరుపతి, భీమవరం లోని ఎస్వీ బధిర పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయివిద్యార్థుల అత్యుత్తమ ప్రతిభకు కారకులైన ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులను టీటీడీ ఈవో శ్రీ ఎవి ధర్మారెడ్డి, సంయుక్త కార్యనిర్వ హణాధికారిణి (విద్య, వైద్యం) గౌతమి టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి అభినందించారుపాఠశాలల వారీగా ఫలితాల శాతం, అత్యధిక మార్కులు..ఎస్వీ హైస్కూల్ తిరుపతి 97 శాతం. అత్యధిక మార్కులు 589శ్రీ కోదండరామస్వామి ఇంగ్లీష్ మీడియం స్కూల్ తిరుపతి 96 శాతం అత్యధిక మార్కులు 585ఎస్వీ హైస్కూల్ తిరుమల 100 శాతం అత్యధిక మార్కులు 581ఎస్ వి బాలికల హైస్కూల్ తిరుపతి 96 శాతం అత్యధిక మార్కులు 578ఎస్ జి ఎస్ హైస్కూల్ తిరుపతి 98 శాతం అత్యధిక మార్కులు 574ఎస్ వీ ఓరియంటల్ హైస్కూల్ తిరుపతి 100 శాతం అత్యధిక మార్కులు 553ఎస్ కె ఎస్ హైస్కూల్ తాటితోపు 96 శాతం అత్యధిక మార్కులు 543ఎస్ వీ బధిర పాఠశాల తిరుపతి 100 శాతం అత్యధిక మార్కులు 538/400 ఎస్వీ బధిర పాఠశాల భీమవరం 100 శాతం అత్యధిక మార్కులు 309/ 400 .